# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 19 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## కేంద్ర మంత్రిని కలసిన ముక్కా రూపానందరెడ్డి

-తిరుపతి విమానాశ్రయంలో గల్ఫ్ విమానాల రాకపోకల కోసం వినతిపత్రం అందజేత

-సానుకూలంగా స్పందించిన పౌర విమానాయన శాఖ మంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు



అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:అతిత్వరలో అంతర్జాతీయ విమానాల రాక పోకలను తిరుపతి లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని కేంద్ర విమానశాఖ మంత్రివర్యులు కింజారపు. రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారని తెదేపా రైల్వే కోడూరు ఇంచార్జి, కుడా చైర్మన్ ముక్కా. రూపానందరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని కేంద్రమంత్రి నివాసంలో రాష్ట్ర మంత్రివర్యులు మిగతా 2లో

# ఊటుకూరుకు ఆధ్యాత్మిక శోభ వచ్చేదెన్నడు?






- భక్త కన్నప్ప స్వగ్రామమైనా పట్టించుకోని శ్రీకాళహస్తి
- అన్నమయ్య ఓనమాలు నేర్చుకున్న ఊరైనా దృష్టి సారించని టీటీడీ
- సంయుక్తంగా కృషి చేయాలని గ్రామస్థుల విన్నపం



రాజంపేటకు సమీపంలో హైవేను ఆనుకుని ఉన్న ఊటుకూరుకు ఆధ్యాత్మిక వాసనలు అధికంగా ఉన్నప్పటికీ ఆ ఆనవాళ్లను పట్టుకుని ఆధ్యాత్మిక శోభ చేకూర్చడంపై ఏ ఒక్కరూ పెద్దగా దృష్టి సారించలేదు. అందరి కన్నా ఎక్కువగా ఈ బాధ్యత శ్రీకాళహస్తి దేవస్థానంపైన, టీటీడీపైనే ఉన్నప్పటికీ వారు ఆ బాధ్యతను గుర్తెరగలేదు. ఈ శివరాత్రి సందర్భంగానైనా ఈ రెండు దేవస్థానాలూ ఆ బాధ్యతను గుర్తెరగాలనే ఉద్దేశ్యంతో ఈ కథనం ప్రచురిస్తున్నాం.

### అర్జునుడి అవతారమైన కన్నప్ప స్వగ్రామం

ద్వాపర యుగంలో శివైక్యం పొందలేకపోయిన అర్జునుడు కలియుగంలో రాజంపేట ప్రాంతంలో తిన్నడిగా పుట్టి భక్త కన్నప్పగామారి శివైక్యం చెందాడని పండితులు అభిప్రాయం. ఆయన జన్మస్థలం పై తమిళులు, కన్నడిగులు, తెలుగు వారి మధ్య వివాదాలు ఉన్నప్పటికీ చారిత్రక ఆధారాలు మాత్రం తెలుగు వాళ్ల పక్కనే నిలిచాయి. కన్నప్ప ఊరి పేరు మాత్రం ఉడుమూరు, కొందూరు, ఊటుకూరు అని రకరకాలుగా చెబుతున్నా ఊటుకూరులోనే ఆనవాళు ఎక్కువగా లభించాయి. ఏదేమైనా పైన చెప్పిన ఊర్లన్నీ కూడా రాజంపేట మండలంలోనే కావడం వల్ల ఆయన ఈ ప్రాంతానికి మిగతా 2లో



## ఆ చదువుల చిన్నారి తల్లికి ప్రాణభిక్ష పెట్టి ఆదుకోండి సీఎం సార్..!

-మృత్యువుతో పోరాడుతున్న చిన్నారి

-కన్న కూతురి ఆరోగ్యం కోసం గల్ఫ్ నుంచి తిరిగి రాక

-వైద్య ఖర్చుల కోసం ఉపాధి నిచ్చే ఆటోని అమ్మిన తండ్రి

-దాతలు ముందుకు వచ్చి బిడ్డను కాపాడాలని తల్లిదండ్రుల వేడుకలు

బద్వేల్ మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని గుంతపల్లి గ్రామం గుంతపల్లి ఎస్సీ కాలనీకిచెందిన లేఖన అనే అమ్మాయి బద్వేల్ బాలికల ఉన్నత పాఠశాల నందు తొమ్మిదవ తరగతిచదువు తున్నదని. నాతోటి స్నేహితులు లతో ఆటలాడుకుంటూ ఎన్నో ఆశయాలతో చదువులో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ విద్యాభ్యాసంలో ఉన్నత చదువులు చదివి తన తల్లిదండ్రులను బాగాచూసు కోవాలి అనే కోరికతో ముందుకు సాగుతున్న తరుణంలో లేఖన మెదడుకు సంబంధించిన వ్యాది బారిన పడడంఅనే అమ్మాయి ఆశయాలని నీరుగారిపోయాయి.విద్యార్థిని గత రెండు సంవత్సరాల నుంచి బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి బారిన పడి కొట్టుమిట్టాడుతుంది. బాలిక మిగతా 2లో





## పాపాఘ్ని నది ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోండి

వేంపల్లె మేజర్ న్యూస్:ఎద్దుల కొండ ఆలయం సమీపంలో ఉన్న పాపాఘ్ని నది ఆక్రమణకు గురి కాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని వృషబాచలేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ఎద్దులకొండ్రాయుడు, టిడిపి నేత పివి రమణలు కోరారు. మంగళవారం సాయంత్రం వేంపల్లిలోని పాపాఘ్ని నదిలో కబ్జాకు గురై సాగు చేసిన భూములను టిడిపి నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఎద్దుల కొండ అనేది చాలా పవిత్రమైన ఆలయం అన్నారు. ఆలయం వద్ద బ్రహ్మోత్సవాలు జరపడం జరుగుతుంది అన్నారు. అటువంటి స్థలాన్ని ఆక్రమించడంతో పాటు కంచె వేసి భూములను తయారు చేయడం జరిగిందని ఆరోపించారు. పాపాఘ్ని నదిలో ఉన్న రాజు కాలువ పూడ్చంతో పాటు మట్టిని తోలి భూములను సాగు చేస్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోక పోవడంతో పాపాఘ్ని నది అంతా ఆక్రమణకు గురి అవుతున్నట్లు చెప్పారు. కాలక్రమేణ పాపాఘ్ని నది లేకుండా మిగతా 2లో



# 10వ తరగతిలో100 శాతం ఫలితాలు సాధించాలి

**- ఏ ఎస్ డబ్ల్యూ ఓ శ్రీనివాసమూర్తి.**



**రామాపురం మేజర్ న్యూస్ :** మండలంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని చదువుతున్న విద్యార్థులు పదవ తరగతిలో వందకు వంద శాతం మార్కులు సాధిం చాలని ఎఎస్‌డబ్ల్యూ శ్రీనివాస్ మూర్తి అన్నారు. మంగళవారం పేట సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనవిద్యార్థునిలకు మెనూపకారంగా భోజనం అందిస్తున్నారా లేదని విద్యార్థులను హాస్టల్‌వార్డెన్ అనుపమను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంట గదులు నిత్యవసర సరుకులు. బాత్రూమ్స్‌ను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నారా లేదా అని హాస్టల్ వార్డెన్ అనుపమను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు సంబంధించిన రికార్డును ఆయన పరిశీలించారు. విద్యార్థులకు 10వ తరగతిలో 100% వచ్చే విధంగా రాత్రి పూట వారికి కోచింగ్ ఇప్పించే బాధ్యత హాస్టల్ వార్డెన్ తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వసతులు సక్రమంగా ఉన్నాయో లేదో అని ఆయన గదిలను పరిశీలించారు అనంతరం ఆయన విద్యార్థులను తగు సౌకర్యాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ అనుపమ హాస్టల్ సిబ్బంది, పాల్గొన్నారు

# నేడు బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**వీరబల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలో యువతీ యువకులు నిరుద్యోగులు బిసి కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి నేడు బుధవారం ఇంటర్వ్యూలు జరుగునని ఎంపీడీవో నూర్జహాన్ తెలిపారు. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు హాజరు కావాలన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించబడునని ఆమె చెప్పారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారు తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకురావాలని తెలిపారు. దీంతోపాటు ఆధార్ కార్డు కూడా తీసుకొని రావాల్సి ఉందన్నారు. సంబంధిత అధికారుల సమక్షంలో ఈ ఇంటర్వ్యూ నిర్వహించబడునని ఆమె పేర్కొన్నారు.

# ఆ చదువుల చిన్నారి తల్లికి ప్రాణభిక్ష పెట్టి ఆదుకోండి సీఎం సార్..!

**(మొదటి పేజీ తరువాయి)**అనారోగ్యం పట్ల తల్లిదండ్రులు ఆందోళనకు గురై నాకూతురికి ప్రాణ బిక్షపెట్టండి అనితల్లిదండ్రులు వేడుకుంటున్నారు. తన బిడ్డ ఉన్నత చదువులు చదివించాలని అదేవిధంగా వారు కష్టపడకుండా ఉండేందుకు ఆరుగాలం కష్టించి తమబిడ్డల ఎలాంటి కష్టలు దరికి రాకుండా సంపాదించేందుకు లక్షలాది రూపాయలు వేచించి గల్ఫ్ దేశాలకు వెళ్లిన కృష్ణ ఫర్అక్కడికి చేరుకున్న కొద్ది రోజులకే తన కుమార్తె ఉన్నట్టుండి పడిపోవడంతో అమ్మాయిని వైద్యపరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తీసుకువెళ్లగా తన కుమార్తెకు కుమార్తె మెదడుకు సంబంధించిన వ్యాధి వచ్చినదని వైద్యులు తెలపడంతో వెంటనే చికిత్స అందజేయాలని లేకుంటే బిడ్డ ప్రాణానికి ప్రమాదం తెలపడంతో తమ బిడ్డను కాపాడుకునేందుకు గల్ఫ్ దేశము గ్రామానికి చేరుకున్న తండ్రి తన బిడ్డ పడుతున్న మనోవేదన చూసి వారికోసం సంపాదించిన మొత్తాన్ని తనబిడ్డ వైద్యం కొరకు ఖర్చు చేసిన ఫలితం రాకపోవడంతో తను కుటుంబానికి ఉపాధినిచ్చే ఇచ్చే ఆటో సైతం అమ్ముకొని వైద్యం చేయిస్తూ వస్తున్నాడు. కానీ గత రెండు సంవత్సరాల నుంచి అమ్మాయికి జబ్బు నయం కావాలంటే మెదడుకు త్వరగా ఆపరేషన్ చేయిస్తే మీ అమ్మాయి ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్లు తెలపడంతో అమ్మాయి తండ్రి దాతలు సహకరిస్తే నా బిడ్డను మృత్యువు నుంచి కాపాడాలనివేడుకుంటున్నారు. బెంగళూరు నిమ్హాన్స్ ఆసుపత్రిలో వైద్యం కోసం పది రోజుల్లో బెంగళూరుకు ఆపరేషన్ నిమిత్తం పరీక్షలకు వెళ్ళనున్నామని నెలవారి మందులు కోసం కొనలేని పరిస్థితిలో మా కుటుంబ జీవనం సాగిస్తున్నామని సంపాదించినదంతా ఆ అమ్మాయి వైద్య ఖర్చులకే పెట్టామని ప్రస్తుతం మా వద్దఇల్లు తప్ప ఇంకా ఏమీ లేదు ఆ ఇల్లు అమ్ముదాం అనుకున్న ఎస్సీ కాలనీ అయినందువల్ల కొనేందుకు ఎవరు ముందుకు రావడంలేదని ఆయన బోరున విలపించారు. నాబిడ్డ వైద్యఖర్చులు నిమిత్తం ప్రజాప్రతినిధులైన లేకఎవరైనా దాతలు సహకరించాలని వేడుకుంటున్నాడు.

# కేంద్ర మంత్రిని కలసిన ముక్కా రూపానందరెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**అచ్చమనాయుడు తో కలసి కేంద్ర మంత్రిని కలసి వినతిపత్రం ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాలనుంచి ఉపాధికోసం గల్ఫ్ దేశాలకు లక్షలాది మంది వెళ్లారు. ఇప్పటివరకు చెన్నై విమానాశ్రయం నుంచి రాకపోకలు జరుగుతున్నాయి. భాషా సమస్య, దూరభారం కావడం, అధిక ఖర్చులతో ఇబ్బందులు పడుతున్నారు. తిరుపతిని అంతర్జాతీయ విమాశ్రయంగా ప్రకటించినా ఇంతవరకు సర్వీసులు మొదలవలేదు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ముక్కా. రూపానందరెడ్డి సమస్యను కేంద్రమంత్రివర్యులు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై సానుకూలంగా స్పందించి అతి త్వరలో తిరుపతిలో గల్ఫ్ విమానాల రాకపోకలకు చర్యలు తీసుకుంటామని తెలిపిన కేంద్ర మంత్రివర్యులు లకు ముక్కా. రూపానందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.





# చర్యలు తీసుకోండి





**(మొదటి పేజీ తరువాయి)**నదిలో నే భూములను సాగు చేస్తుండడంతో నది అంతరించి పోతున్నట్లు తెలిపారు రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణి వలన ఇప్పటికే వందల ఎకరాలు పాపాఘ్ని నది ఆనుకొని భూములను సాగు చేయడం జరిగింది. పట్టా భూములకే వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అధికారులు ఇవ్వడం లేదన్నారు. అలాంటిది వందల ఏకరాలు భూములు సాగు చేస్తుకొని విద్యుత్ అధికారులు విద్యుత్ కనెక్షన్లు తో పాటు ట్రాన్సఫారం లు ఏర్పాటు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికే రెవిన్యూ అధికారులు ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నదిలో ఆక్రమణకు గురి అయిన భూములను రెవెన్యూ అధికారులు తొలగించాలని కోరారు.రాజు కాల్వ కూడ చదును చేసి నాలుగు మీటర్లు అవతల సిమెంట్ స్తంభాలు నాటి కంచె వేయడం గర్హనీయం అన్నారు. అంతే కాకుండా ఉపాధి హామీ పథకం ద్వారా నాటిన చెట్లను, రోడ్డును కూడ ఆక్రమించి స్తంభాలు నాటడం జరిగింది చెప్పారు. ఈ భూములను పరిశీలన కార్యక్రమంలో టిడిపి నేతలు అలిరెడ్డిపల్లె బాలకృష్ణారెడ్డి, గోగుల మారుతి పాల్గొన్నారు.






# ఊటుకూరుకు ఆధ్యాత్మికశోభ వచ్చేదెన్నడు?

**(మొదటి పేజీ తరువాయి)**చెందినవాడే అనడంలో ఎలాంటి సందేహం లేదు.

**జీవితాన్ని మలుపు తిప్పేసిన కల**

బోయ కుటుంబంలో తిన్నడిగా జన్మించిన అర్జునుడు రోజూ వేటకు వెళ్లేవాడు. ఒకరోజు వేటాడటం పూర్తయ్యాక అడవిలోనే ఓ చెట్టుకింద నిద్రపోయాడు. కారణ జన్ముడు కాబట్టి ఆ కార్యంలో దించాల్సిన బాధ్యత భగవంతునిపైనే ఉంటుంది. అందువల్ల మహాశివుడు ఆయనకు కలలో కనిపించి మార్గదర్శనం చేశాడు. ఆ ప్రకారం వేటాడుతూ నే స్వర్ణముఖీ నదీ తీరం చేరుకున్న తిన్నడు అక్కడ సరిగ్గా తనకు కలలో కనిపించిన శివలింగం చూసి అక్కడే ఉండిపోయాడు. నిత్యం శివయ్య సేవలోనే గడిపేవాడు. ఆ ప్రదేశమే శ్రీకాళహస్తి. ప్రతిరోజూ నిద్ర లేస్తూనే ఆ ప్రదేశాన్ని ఊడ్చి శుభ్రం చేయడం, శివలింగానికి అభిషేకం చేయడం, మారేడు ఆకులతో అలంకరించడం చేసేవాడు తిన్నడు. వేటాడి తెచ్చిన మాంసాన్ని నైవేద్యంగా సమర్పించేవాడు. అదే ఊరిలో ఉన్న శివగోచారుడైన భక్తుడికి తిన్నడి తీరుతెన్ను నచ్చక శివలింగానికేసి తలబాదుకుని చనిపోబోతాడు. మహాశివుడు చిరునవ్వుతో ఆయనను ఆపి చాటున దాక్కోమంటాడు. ఎప్పటిలాగే నోటితో నీళ్లు తెచ్చిన తిన్నడు శివలింగానికి అభిషేకం చేసి, మారేడు ఆకుల(బిల్వపత్రాలు)తో అలంకరించి, మాంసాన్ని నైవేద్యంగా సమర్పిస్తాడు. తిన్నడి భక్తి ఎలాంటిదో శివగోచారునికి చూపించదల్చిన శివుడు ఆ నైవేద్యాన్ని ఆరగించలేదు. తిన్నడు బాధగా చూశాడు. శివలింగం కంట్లో నుంచి నీరు కారడం చూసి భరించలేకపోయాడు. పరిగెత్తుకుంటూ వెళ్లి ఔషధ మొక్కల ఆకులు తెచ్చి రాతిమీద నూరి ఆ కంటికి కట్టు కట్టాడు. నీరు తగ్గకపోగా రక్తం కారడం మొదలైంది. కన్నుకు కన్నే మందనుకుని బాణంతో తన కన్ను తొలగించి ఆ కంటి దగ్గర పెట్టాడు. అక్కడ ఆగిపోయిన రక్తం రెండో కంట్లో మొదలైంది. కంటికే కన్నే మందుగా పని చేసినందున తన రెండో కంటిని కూడా శివునికి ఇచ్చేయాలని అనుకున్నాడు. రెండు కళ్లూ పోతే కన్ను అమర్చడం కష్టమవుతుందని రక్తం కారే శివుని కన్నును గుర్తించడానికి తన కాలి బొటనవేలిని అక్కడ పెట్టి రెండో కన్ను పీకి అమర్చబోయాడు.



అదంతా శివలింగం వెనక నుంచి చూస్తున్న శివగోచారి ఆశ్చర్యానికి అంతు లేకపోయింది. అంతలోనే శివుడు ప్రత్యక్షమయ్యాడు. నీ నిస్వార్థ భక్తికి మెచ్చానని, నాకు కన్ను అప్పగించిన నువ్వు ఇకపై కన్నప్పగా ప్రసిద్ధమై సిసలైన భక్తుడిగా చిరస్థాయిగా నిలిచిపోతావని చెప్పి తనలో ఐక్యం చేసుకున్నాడు.

**ఊటుకూరులో కన్నప్ప స్మారకోత్సవాలు**

రాజంపేటకు సమీపంలో ఉన్న ఊటుకూరులో భక్తి కన్నప్ప ఆలయం ఉంది. అక్కడి శివాలయంలో శివలింగం భక్త కన్నప్ప ప్రతిష్టించినదేనని విశ్వసించే స్థానికులు అక్కడ కన్నప్ప విగ్రహం నెలకొల్పారు. ఆయన స్మారకోత్సవాలు కూడా ఘనంగా చేస్తూ వస్తున్నారు.

**అన్నమయ్య విద్యాభ్యాసమూ ఇక్కడే!**

ఈ ఊటుకూరు శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుని అమ్మమ్మగారి ఊరు. అన్నమయ్య విద్యాభ్యాసం చేసింది ఇక్కడే. అందువల్లే భక్త కన్నప్ప ఆలయంలో అన్నమాచార్యుని విగ్రహం, ఆయన అమ్మమ్మ చింతాలమ్మ విగ్రహం కూడా ఉంటుంది. శ్రీ కాళహస్తీశ్వరునికి భక్తాగ్రేసరుడైన కన్నప్ప, శ్రీ వేంకటేశ్వరునికి ప్రీతిపాత్రుడైన అన్నమయ్య ఇద్దరి ఆనవాళ్లూ ఉన్న ఊటుకూరుకు ఆధ్యాత్మిక శోభ లేదు. శ్రీకాళహస్తి, తిరుమల, తిరుపతి దేవస్థానాలూ సంయుక్తంగా దృష్టి సారించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని గ్రామస్థులు ఆకాంక్షిస్తున్నారు.



**-రామ సుబ్బారెడ్డి**
**అన్నమయ్య జిల్లా బ్యూరో**



# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

### టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

**రాయచోటి రూరల్: మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డపేర్కొన్నారు.మంగళవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో వేసవి కారణంగా గ్రామాల్లో త్రాగునీరు సమస్యలు అధికంగా ఉంటాయి కాబట్టి ముందుస్తుగా చర్యలు చేపడట్టడం జరుగుతున్నది నూతనంగా త్రాగునీరు బోర్లు వేయించడం జరుగుతుందన్నారు.అలాగే గ్రామాల్లో మౌళిక వసతులను(రోడ్లు , డ్రైనేజీ) గురించి అధికారులతో చర్చించడం జరిగిందన్నారు ., ముఖ్యంగా రైతులు వ్యవసాయ నిమిత్తం ట్రాన్స్ఫార్మర్లకు అప్లై చేశారు. ట్రాన్స్ఫార్మర్ లు ఉన్నపటికి కండక్టర్ కొరత ఉండడంతో అధికారు లతో మాట్లాడడం జరిగిందన్నారు త్వరలోనే పరిష్కారము జరుగుతుందని అన్నారు అలాగే రెవెన్యూ సదస్సులు జరిగినప్పటికీ ఇంకా ప్రజల ఎక్కువగా భూ సమస్యల మీద అర్జీలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు వాటిని కూడా పరిశీలించి పరిష్కారాముకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంద ర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి స్వీకరించారు.

# రూ. 5.51 లక్షలు పలికిన నిత్యపూజాస్వామి తలనీలాలు

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** శ్రీ నిత్యపూజ స్వామికి భక్తులు సమర్పించుకునే తలనీలాల వేలంపాటను అద్దంకి గ్రామ నివాసి మహేంద్ర రూ.5.51 లక్షలకు దక్కించుకున్నారని ఆలయ ఈవో మోహన్ రెడ్డి తెలిపారు. మండలకేంద్రమైన సిద్ధవటంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో తలనీలాల బహిరంగ వేలం పాటను నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం పాటలో 15 మంది పాటదారులు ఒక్కొక్కరు రూ. లక్ష రూపాయలు ధారావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొన్నారు. గత ఏడాది తలనీలాలు రూ. 5.85 లక్షలు పలకగా ఈ ఏడాది రూ. 34 వేలు తగ్గింది. ఈ కార్యక్రమంలో రాజంపేట దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శివయ్య, , సిబ్బంది చంద్ర, వంతాటిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భవిష్యత్ నాయకుల కోసం మిట్స్ కళాశాలలో నిపుణుల ప్రసంగం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్‌ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మంగళవారం భవిష్యత్ నాయకుల కోసం వ్యక్తిత్వ వికాసం : వృత్తిపరమైన మరియు వ్యక్తిగత వృద్ధికి మానసిక అంతర్దృష్టులు అనే అంశంపై అవగాహన కార్యక్రమాని నిర్వహించారు.శిక్షణ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ మరియు మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం,వృత్తిపరమైన మరియు వ్యక్తిగత వృద్ధికి కీలకమైన, విలువైన,మానసిక అంతర్దృష్టులతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం మాజీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులవృద్ధినిపెంపొందిం చడానికి సాంకేతిక నైపుణ్యాన్ని బలమైన వ్యక్తిగత లక్షణాలతో అనుసంధానించడం యొక్క ప్రాము ఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు. నేటి వేగవంతమైన పోటీ ప్రపంచంలో వ్యక్తిత్వ వికాసంభవిష్యత్‌నాయ కులను రూపొం దించడంలో కీలకమైన అంశమని, నాయకత్వం అనేది సాంకేతిక జ్ఞానం లేదా నైపుణ్యం గురించి మాత్రమే కాదు,ఇది స్వీయ-అవగాహన, కమ్యూ నికేషన్ నైపుణ్యాలు, భావోద్వేగ మేధస్సు ఇతరులను ప్రేరేపించే సామర్థ్యం గురించి ఉంటుందన్నారు. ఆత్మవిశ్వాసం, భావోద్వేగ మేధస్సు,ప్రభావవంతమైన కమ్యూనికేషన్, అనుకూ లత,నిర్ణయ నైపుణ్యాలు వంటివి విద్యార్థులకు చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఒకగొప్పనాయకుడుఎల్లప్పుడూస్వీయ-అవగాహన కలిగి ఉంటాడు. క్రమం తప్పకుండా స్వీయ-ప్రతిబింబంబలాలుమెరుగుదలకోసం ప్రాంతాలను గుర్తించడంలోసహాయపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.రామనాథన్,డీన్ శ్రీమంత బసు,డీన్ తులసీరామ్ నాయుడు,దస్తగిరి బాషా పాల్గొన్నారు.





# సందీప్ సూపర్ మార్కెట్ నిర్వహకులు సతీష్ గొప్పమనసు






### - చైతన్య సంస్థకు రూ.1.05 లక్షల విలువైన నిత్యావసరాలు వితరణ

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని సందీప్ సూపర్ మార్కెట్ నిర్వహకులు సతీష్ ఉదారత చాటుకున్నారు.దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ కోసం దాదాపు ఒక లక్ష 5 వేల రూపాయలు విలువ చేసే కిరాణా సరుకులు మరియు నిత్యావసర సామాగ్రిని ఆశ్రమానికి వితరణ చేశారు.ఈ సందర్భంగా సతీష్ ఆయన కుమారుడు సందీప్ మాట్లాడుతూ మానవతా విలువలు అడుగంటి పోతున్న ఈ రోజుల్లో మానవ సేవే మాధవసేవగా భావించి దాదాపు 98 మంది పిల్లలు మరియు పదిమంది వృద్ధులను చేరదీసి వారి ఆలనా పాలనా చూసుకుంటూ విద్యా, వైద్యం వసతి చూసుకుం టూన్న చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ దేవాలయంతో సమానమన్నారు.వారి పారదర్శకమైన సేవలను గుర్తించి మా వంతు సాయంగా నిత్యావసర సరుకులు వితరణ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు యజ్ఞశ్రీ సతీష్ హన్విక, వైష్ణవి, ఉషశ్రీసందీపులను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ కవిత రాణి,సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబులు వారిని కలిసి శాలువతో సత్కరించి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జ్ఞాపికను అందచేసి మేము చేస్తున్న ఈ మహాయజ్ఞంలో మాకు తోడుగా నీడగా మా వెన్నంటే ఉంటూ మమ్మల్ని ప్రోత్సహిస్తూ సహాయ, సహకారాలు అందిస్తున్న విధాతల్లాంటి దాతలకు చేతులు జోడించి శిరస్సు వంచి నమస్కరిస్తున్నామనిసంస్థవ్యవస్థపాకఅధ్యక్షులు ఎంపి ఆనందన్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ కార్యక్ర మంలోఆనంద వృద్ధాశ్రమ సిబ్బంది పిల్లలు కో-ఆర్డినేటర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి యాప్ యేల్ యన్ (జ్ఞాన జ్యోతి) శిక్షణా కార్యక్రమం

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలంలో అంగన్వాడీ వర్కర్లుకు యాప్ యేల్ యన్ (ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ) శిక్షణా కార్యక్రమం ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కె.వి.పల్లి నందు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మండల కోర్సు డైరెక్టర్ గా మండల విద్యాశాఖ అధికారులు పి.రెడ్డి భాష ,మరియు సుబ్రమణ్యం రెడ్డి ,కోర్సు కోఆర్డినేటర్‌గా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.వెంకటరమణ యాప్ యేల్ యన్ శిక్షణా కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలం లోని అన్ని అంగన్వాడి వర్కర్లకు 6 రోజుల శిక్షణ కార్యక్రమంను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకి ఏ విధంగా బోధించాలి అనే అంశంను శిక్షణ పొందిన ఆర్పీలు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారిలు పి. రెడ్డి భాష , శ్రీ డి.సుబ్రమణ్యం రెడ్డి ,ఐసీడీఎస్ తరపున ముగ్గురు డిఆర్పిగా శ్రీమతి అన్నపూర్ణ ,శ్రీమతి భారతి, శ్రీమతి శంకరమ్మ లు,స్కూల్ ఎడ్యుకేషన్ తరపున ముగ్గురు డిఆర్‌పిలు శ్రీ మంకు రాజు, శ్రీ జి.సుదర్శన్ ,శ్రీ ఎం.హరికృష్ణ వ్యవహరించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, కార్యక్రమం సహాయకులుగా సిఆర్‌పిలు పాల్గొన్నారు.



# ఎఫ్ఎల్ఎన్ జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంఎఫ్ ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం మండల స్థాయిలో ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు మండల విద్యాశాఖ అధికారి శ్రీ కోదండ నాయుడుఆధ్వర్యంలో ప్రారంభమైనది. ఈ శిక్షణా కార్యక్రమం ప్రారంభిస్తూ మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ అంగన్వాడి ఉపాధ్యాయులు అందరూ ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఇక్కడ నేర్చుకున్న, శిక్షణ తీసుకున్న అంశాలను మీ అంగన్వాడి కేంద్రాలలో మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లల యొక్క సమగ్రఅభివృద్ధికిఆటలు పాటలు కృత్యాల ద్వారా పాటుపడాలని చెప్పారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ నిర్మల జ్యోతి జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ ఏబీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు డిఆర్పిలుగా ఉపాధ్యాయులు శ్రీహరి రావు, ఓబుల్ రెడ్డి, సురేంద్ర మరియు అంగన్వాడి సూపర్వైజర్లు రాజేశ్వరి వసంత వసుంధర అమ్మ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న బిసి కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

### - ఎంపీడీవో తాజ్ మాస్రూర్ వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలానికి కేటాయించిన బిసి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు,ఈ నెల 20వ తేది అనగా (గురువారం) ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తాజ్ మాస్రూర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అయన తెలిపిన సమాచారం మేరకు దరఖాస్తుదారులను అన్ని బ్యాంకుల ప్రతినిధుల సమక్షంలో, ఇంటర్వ్యూలు జరుపబడు నన్నారు.కావున దరఖాస్తుదారులు ఇంట ర్వ్యూలకు వచ్చేటప్పుడు తమ అప్లికేషనును, ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒరిజినల్ ఆధార్ కార్డు,ఒరిజినల్ పాన్ కార్డ్,ఒరిజినల్ బ్యాంక్ పాస్ బుక్ తప్పకుండా తీసుకొని రావలెనన్నారు. ఇంటర్వ్యూను పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగేపంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు మీ పరిధిలోని దర ఖాస్తుదారులకుపైన విషయం తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్లు మీ పరిధిలోని దరఖాస్తుదారులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు.

# ఇమాములు, మౌజనులకు వేతనాలు విడుదల

### హర్షం వ్యక్తం చేసిన గుల్జార్ భాష



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇమాములు మరియు మౌజనులకు, వేతనములను విడుదలచేసినరాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడుకి రాజంపేట మైనార్టీ నాయ కులు గుల్జార్ భాష ధన్యవాదములు తెలియజేశారు. 2024 ,2025 ఆర్థిక సంవత్సరానికి గౌరవ వేతనాలకు సంబంధించిన నిధులు. ఇమామ్లకు పదివేలు, మౌజలకు 5 వేల రూపాయల చొప్పున. మొత్తము 45 కోట్లు విడుదల చేసినట్లు ఉత్తర్వులు ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, న్యాయశాఖ మైనార్టీలసంక్షేమఅభివృద్ధి మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కి రాజంపేట నియోజకవర్గ సీనియర్ తెలుగుదేశం నాయకులు. మాజీ రాష్ట్ర డైరెక్టర్ రోడ్లు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష ధన్యవాదాలు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం మైనార్టీలకు అన్యా యం చేసిందని, ఒక్క పైసా కూడా నిధులు విడుదల చేయక మైనార్టీలను మోసం చేసిందని ఆయన తెలియజేశారు.ఆంధ్ర రాష్ట్రంలోని యావత్ మైనార్టీలు సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బల పరుస్తున్నారని ఆయన తెలియజేశారు.

# మైనారిటీల అభ్యున్నతీ కోసం కృషి చేస్తాం

టీడీపీ యువ నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** రాయచోటి నియోజక వర్గంలో మైనారిటీల సామాజిక ఆర్థికాభివృద్ధి, విద్యాపరమైన పురోగతి ద్వారా వారి సంక్షేమం వేగవంతం చెయ్యడం కోసం రాయచోటి నియోజకవర్గం లో మైనార్టీ పరంగా ఉన్న పలు సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కృషి చేస్తున్నారు అని వారి సోదరులు నియోజక వర్గ టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు, వారు సోమవారం పాత ఈద్గా దగ్గర నీటి సమస్య తీర్చడం కోసం ఏర్పాటు చేసిన బోర్ పాయింట్ దగ్గర కొబ్బరి కాయ కొట్టి పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయచోటిలో మైనారిటీల సంక్షేమం కోసం ఎంతవరకు అయిన కృషి చేస్థమన్నారు ముస్లిం సోదరులు కొందరు రాయచోటిలో ప్రధానంగా ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకొని రాగా వారు దానికి సానుకూలంగా స్పందించారు ముఖ్యంగా షాదిఖానా ఏర్పాటు చేయాలని ,మైనారిటీమహిళలకోసం100పడకలఆసుపత్రిని కోరగా త్వరలోనే కార్యాచరణ ప్రారంభం చేస్తాం అన్నారు వారు వాటి దిశగా కృషి చేస్తామని అన్నారు అలాగే రాయచోటి మున్సిపాలిటిని మీ అందరి సహకారంతో వచ్చే నాలుగు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం టీడీపీ నాయకులు మైనారిటీ పెద్దలు,సోదరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ప్రతిభావంతులకు ఉపకరణాలు అందజేత

– వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి వెల్లడి





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వికలాంగుల ,వయోవృద్ధుల సంక్షేమశాఖ వారి సహకారంతో పట్టణంలోని అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ ఆవరణంలో సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు వినికిడి యంత్రాలను మరియు కౌన్సిలర్ ఇర్ఫాన్ ఆదేశాల మేరకు వీల్ చైరుని అందజేశారు.ఈ సందర్భంగా పట్టణంలోని ఉదయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని కృష్ణనగర్ నందు నివాసముంటున్న ఒకే కుటుంబానికి చెందిన ఇ.నగేష్ బాబు,ఇ.పురుషోత్తంలకు వినికిడి యంత్రాలను అందించారు. అదేవిధంగా పట్టణంలోని గౌసియా స్ట్రీటులో నివాసముంటున్న దివ్యాంగుడు ఎస్.మొహమ్మద్ జైన్ అనే అబ్బాయికి, గుట్టపాలెంకు చెందిన జి.అమరనాథ్ కుమార్తె దివ్యాంగురాలైన గిట్ట గ్రీష్మప్రియ అనే అమ్మాయికి వీల్ చైర్లను అందజేసినట్లు తెలిపారు. పి.టి.యం మండలం,ఉప్పరవాండ్లలో నివాస ముంటున్న బధిరుడు జి.దివాకరకి వినికిడి యంత్రాన్ని అందించారు.అడిగిన వెంటనే ఎంతో సేవ దృక్పథంతో ఈ ఉపకరణాలను అందించిన వెలుగు సెక్రటరీకి, ఇ.నగేష్ బాబు,ఇ.పురుషోత్తం,ఎస్.మొహమ్మద్ జైన్ తల్లిదండ్రులు, జి.అమరనాథ్,జి.దివాకర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే జన్మదినాన్ని ఘనంగా నిర్వహించిన ఉమ్మడి టిడిపి నాయకులు



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పుట్టినరోజు శుభ సందర్భంగా రైల్వే కోడూరు పంచాయతీ ఆఫీసు నందు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న నార్జాల హేమరాజ్ , పోతురాజునవీన్ ,ఎక్స్ వార్డ్ మెంబర్ షేక్ మస్తాన్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ , తిమ్మన మంజుల, జంగమ్మ , రామకృష్ణ , పటాన్ మౌలా , తదితరులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి ఆనందాన్ని పంచుకోవడం జరిగినది.



# పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో మానసిక ఆనందాన్ని అందించే విద్యను ప్రోత్సహించాలి

మండల విద్యాశాఖ అధికారి వై లోకేశ్వర్ రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పాఠశాల విద్యాశాఖ ఆదేశానుసారం జ్ఞాన జ్యోతి కార్యక్రమంలో అంగనవాడి టీచర్స్‌కి 120 రోజుల సర్టిఫికెట్ ప్రోగ్రామ్ లో భాగంగా పీలేరు మండల అంగన్ వాడి టీచర్లకు మొదటగా ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ,మండల విద్యాశాఖ అధికారి వై లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులలో మానసిక ఆనందాన్ని అందించే విద్యను ప్రోత్సహించాలని, ఇందుకోసం విద్యా ర్థులకు ఒత్తిడి లేకుండా విద్యనందించే విషయ ములో ఆటపాటలతో విద్యార్థులలో మొదటగా ఆనందాన్నిపెంపొందిం చాలని ఇందుకోసం ఈ ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో అనేక రకాల బోధనా పద్ధతులను నేర్చుకోవాలని, కోర్సు యొక్క ప్రాముఖ్యతను పూర్వ ప్రాథమిక విద్య యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ.జీ. నటరాజన్, శిశు సంరక్షణ ప్రాజెక్టు అధికారి రాజమ్మ, రీసోర్చ్ పర్సన్స్‌గా ఉపాధ్యాయులు ఓబుల్ రెడ్డి సురేష్ బాబు, రేఖ, సూపర్వైజర్లు స్వరూప ,అక్కయ్య ,స్వర్ణ,ఉమ , సి.ఆర్పీ మురళీధర్ రాజు పాల్గొన్నారు.

# 102 కల్లం పట్టలు పంపిణీ



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలంలోని పరమటి కోన సచివాలయం నందు మంగళవారం డాక్రా మహిళ గ్రూపులకు 102 కల్లం పట్టలు మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి లలితమ్మ చేతుల మీదుగా ఈ పట్టణం పంపిణీ చేసినట్లు ఏలూరు మండల ఏవో మేడం రెడ్డమ్మ తెలిపారు పడమటి కోన గ్రామములోని నూరు రైతు సంఘాల గ్రూపులకు గాను 102 పటాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు డాక్రా ఆన్ మీటర్లు డాక్రా మహిళలు రైతు సంఘాలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : డిప్యూటీ డీఈఓ



**రామాపురం మేజర్ న్యూస్:** జ్ఞాన జ్యోతి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని చిన్నపిల్లలకు పూర్వ ప్రాథమికలో పునాది అభ్యసనం మెరుగు పరచాలని అంగన్వాడీ వర్కర్లు కు డిప్యూటీ డిఇఓ శివ ప్రకాష్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ పద్మావతి లు సూచించారు మండలంలోని నీలకంఠరావుపేటలోనిజిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం జాతీయ నూతన విద్యా విధానం లో భాగంగా జ్ఞాన జ్యోతి 120 శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు మొదటి రోజున డిప్యూటీ డీఈవో హాజరై మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ఆరు రోజులు పాటు నిర్వహిస్తారని ఈ శిక్షణా తరగతులనుసద్వినియోగం చేసుకోని అంగన్వాడి కేంద్రానికి మూడు సంవత్సరాల చిన్న పిల్లలు వస్తుంటారని పూర్వ ప్రాథమిక విద్య ను అంగన్వాడీ కేంద్రాల నుండే అందించాలని వారు కోరారు పిల్లల పునాది అభ్యసనం మెరుగుపరచడానికి విద్యార్థు లను బలోపేతం చేయడానికి వారి సముదాభివృద్ధి కి శిక్షణ తరగతులు వినియోగించుకోవాలన్నారు ఈ శిక్షణ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడుడిఆర్పిలుగా కుమార్ స్వామి వెంకట సుబ్బయ్యపార్థసారథిఐసిడిఎస్‌సూపర్వైజర్లు సుజాత రెడ్డి హుస్సేనమ్మ అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

# బొగిటివారిపల్లి భూసమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే

– షాజహాన్ బాషాకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే షాజహాన్ బాషా చొరవతో బొగిటివారిపల్లి భూసమస్య పరిష్కారమైంది.సోమవారం గ్రామప్రజలు ఎమ్మెల్యే నివాసం వద్దకు వచ్చి అర్జీ సమర్పించి 15 సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న తమగ్రామ సమస్యను పరిష్కరించాలని కోరారు. దీంతోమంగళవారం ఎమ్మెల్యే ఎం.షాజహాన్‌బాషా బోగిటివారిపల్లికి వెళ్లి దాదాపు రెండు గంటలసేపు అక్కడున్న అధికారులతో కలిసి సర్వే చేయించి భూసమస్యను పరిష్కరించారు.ప్రజలకు తగినట్టుగా భూసమస్యను పరిష్కరించిఇరువర్గాలనికూర్చోబెట్టిదేవాలయానికిభూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.దీంతో గత 15 ఏళ్లుగా ఎంతో వేదనతో కుమిలిపోయిన గ్రామప్రజలు తమ సమస్యను సత్వరమే పరిష్కరించిన ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా,టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రారంభానికి నోచుకోని పిల్లల మరుగుదొడ్లు

**నందలూరు మేజర్ న్యూస్:**
నందలూరు మండలం లోని నాగిరెడ్డి పల్లి మేజర్ పంచాయతీ పరిధి లోగల అరవపల్లీ క్రీడా మైదానం నందుఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత ప్రభుత్వం నాడు – నేడు పథకం క్రింద మరుగు దొడ్లు ఏర్పాటు నిధులు మంజూరు చేయడం జరిగింది. లక్షల రూపాయలు పోసి నిర్మించిన మరుగుదొడ్లు రెండు సంవత్సరాల అయినప్పటికి ప్రారంభానికి నోచుకోలేదు. పిల్లలు మాత్రం ఏప్పటిలాగే ఆరుబయట మూత్ర, మల విసర్జన చేయడం జరుగుతుంది. క్రీడా మైదానం లో ఎక్కడ చూసినా పిచ్చి మొక్కలు, చెట్లు గుబురులు గుబురులుగా ఉన్నాయి. ఆ ప్రదేశాలలో పిల్లలు వెళ్లడం చాలా ప్రమాదమని, ఈ మధ్య కాలం లో అక్కడక్కడ విష సర్పాలు సంచరించడం చాలా మంది గమనించారు, మరి ఎందుకు ఈ మరుగు దొడ్లను వాడుకలోనికి తీసుకురాలేక ఉపాధ్యా యులు ఉన్నారో..? సమయం దొరకలేదో మరి వేరే కారణాలు ఉన్నాయో అర్థం కాలేదు అని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చేసే దిశలో ప్రభుత్వం ఉంటే, ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడం లో ఉపాధ్యాయులు ఉన్నారని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు ఇప్పటికైనా ఈ సమస్య పై ఉపాధ్యాయులు దృషి సాదిస్తాలో లేక గాలికి వదిలేస్తారో వేచి చూడాలి.



ప్రారంభానికి నోచుకోనీ మరుగుదొడ్లు
(ఫైల్ ఫోటో)

# జమ్మలమడుగు లో ఎదెచ్చగా బెల్ట్ షాపుల నిర్వహణ




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని వైన్ షాపులను అనుసరించి పక్కనే ఉన్నటువంటి కూల్ డ్రింక్ షాపులలో యదేచ్ఛగా మద్యాన్ని విక్రయిస్తున్నారు. వైన్ షాప్ సమయం ముగిసిన తర్వాత నుంచి ఉదయం తిరిగి వైన్ షాప్‌లు తెరిచే వరకు బ్లాక్ లో మద్యాన్ని విక్రయించడమే కాకుండా అక్కడే మద్యం తాగేందుకు వెసులు బాటు కల్పిస్తున్నారు. జమ్మలమడుగు పట్టణంలో ఇంత జరుగుతున్నప్పటికీ మాకేమి తెలియదు అన్నట్లు అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు నిర్లక్ష్య ధోరణి కనబడుతున్నారు. అయితే ఇదే విషయం పై జమ్మలమడుగు పట్టణ ఎక్సైజ్ సీఐని వివరణ కోరగా మేము అయితే ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. కానీ యదేచ్ఛగా ఇంత జరుగుతున్నప్పటికీ మాకు ఏమీ తెలియదు అన్నట్లు సీఐ వ్యవహరిస్తున్న తీరు లిక్కర్ షాపు యజమానులతో కుమ్మక్కయ్యారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా ఎక్సైజ్ కార్యాలయం కూత వేటు దూరంలోనే ఒక హోటల్లో మద్యం త్రాగడానికి వెసులుబాటు కల్పిస్తున్న హోటల్ యజమాని పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. రాత్రి పగలు తేడా లేకుండా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పట్టణ పరిధిలో కోరుతున్నారు.

# వేడుకగా శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రాచరాయుల స్వాముల రథయాత్ర



చక్రాయపేట, మేజర్‌న్యూస్: చక్రాయపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రాచరాయుల స్వాముల వారి దేవస్థానంలో ఈనెల 26వ తేది మహా శివరాత్రి పురస్కరించుకుని నిర్వహించే శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా లోక కల్యాణంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ గ్రామానికి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర, శివ పార్వతుల రథయాత్ర చేపట్టినట్లు ఆలయ ఛైర్మన్ మోపూరి రామాంజనేయరెడ్డి, ఆలయ భక్త బృందం తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం చిలేకాంపల్లె గ్రామపంచాయతీలోని 18 గ్రామాల్లో రథయాత్ర కొనసాగిందని తెలిపారు.ప్రతి గ్రామంలో మహిళలు రథయాత్రకు హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు హిందూ ధర్మం భారతదేశంలో జన్మించిన ఒక ఆధ్యాత్మిక సాంప్రదాయమని, హిందూ ధర్మం అతి పురాతన సంస్కృతి అని తెలిపారు.దీనినే సనాతన ధర్మం అని కూడా తరచు వ్యవహరించడం జరుగుతుందని, ధర్మం అనగా ఆచరణీయ కార్యమని హిందూ ధర్మం గురించి గ్రామాల్లోని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్లు చక్రపాణి రెడ్డి,హరినాథ రెడ్డి, కమిటీ సభ్యులు రంగారెడ్డి, జీవీ రమణారెడ్డి,పట్టం శ్రీరామమూర్తి, రామచంద్రారెడ్డి,ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వ వాహనంపై శ్రీరంగనాథ స్వామి దర్శనం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ : పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీరంగనాథ స్వామి వారు అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అయ్యవారిపై అలకబూనిన అమ్మవార్లు శ్రీదేవి ,భూదేవిలు అలిగి వెళ్లడంతో అశ్వవాహనమెక్కి వారిని బుజ్జగించేందుకు శ్రీ రంగనాథ స్వామి ఒక్కడే అస్వాహనంపై కొలువు తీరారు.ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టే వెంకటరమణల నేతృత్వంలో గ్రామ ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. సోమయ్యపల్లి కృష్ణ రాజేష్ శర్మ, ఉపర్చకులు శశిధర్ శర్మ ,నాగ పనింద్ర శర్మ, రాజసింహల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు కార్యవర్గ సభ్యులు దశరథరామయ్య, మాధవాచారి ,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించిన మండల ఏఓ నాగార్చల




ఖాజీపేట, మేజర్‌న్యూస్: రైతులను చైతన్య పరుస్తూ క్షేత్ర స్థాయిలో పంటలని పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు సూచనలు,సలహాలు ఇస్తూ రైతులకు ప్రభుత్వం ప్రయోజనకరంగా నిర్వహిస్తున్న కార్యక్రమం పొలంపిలుస్తోంది. ఈ కార్యక్రమాన్ని మంగళవారం చెముల్లపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి యం నాగర్చన గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్తలు వి.శిల్పకళ మరియు డాక్టర్ కే.సాయి మహేశ్వరి శాస్త్రవేత్తలు పాల్గొని క్షేత్రస్థాయి సందర్శనలో నువ్వుల పంటలను పరిశీలించి కాండం ఎండు తెగుల నివారణకు మంకోజెబ్ లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి సిఫారసు చేయడం జరిగింది. వరిలో జింక్ నివారణకి రెండు గ్రాములు జింక్ సల్ఫేట్ 2గ్రాములు0.5గ్రా యూరియా కలిపి ఐదు రోజుల విధిలో కనీసం మూడుసార్లు పిచికారి చేయవలసిందిగా రైతులకు సూచించారు. డ్రోన్ ద్వారా చెరుకు పంటపై పిచికారిని ప్రదర్శించారు. వ్యవసాయ అధికారి నాగార్చాల చెముల్లపల్లెలో రైతు రిజిస్ట్రేషన్ ని పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకుడు యన్.వెంకట్ కుమార్, రైతులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల వద్దకే రెవిన్యూ సేవలు

**నిబంధనల మేరకే నిర్మాణం - కడప ఆర్డీవో జాన్ ఎర్విన్..**




వల్లూరు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతిరోజు గ్రామాలలో రెవెన్యూ సేవలను నిర్వహిస్తున్నట్లు కడప ఆర్డీవో జాన్ ఎర్విన్ తెలిపారు, మంగళవారం కడప ఆర్ డి ఓ వల్లూరు మండల తాసిల్దార్ శ్రీవాణితో కలిసి వల్లూరు సచివాలయంను సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రతిరోజు జిల్లాలో రెండు మండలాలు తిరుగుతూ ప్రజల వద్దకే రెవిన్యూ పాలన అందించడం జరుగుతుందన్నారు, వల్లూరు మండలంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రజలకు రెవెన్యూ సేవలు అందించేందుకు గ్రామాల్లో పర్యటించడం జరుగుతుందని ప్రజల వద్దకే రెవిన్యూ సేవలు అన్నారు, అనంతరం మండల పరిధిలోని గణేష్ పురం లో ఏపీ మోడల్ స్కూల్ కు వెళ్లే రహదారి నందు రోడ్డుకు ఆనుకొని ఫార గోడ నిర్మాణం కొరకు గుంతలు తీయడంతో పరిశీలించిన ఆర్డిఓ, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజ్ కాలువ కొరకు స్థలం వదిలి కట్టాలని తెలిపి దీనిని స్థానిక రెవెన్యూ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు, నిబంధనల మేరకే నిర్మాణం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సందీప్, మండల సర్వే హరిప్రసాద్, వీఆర్వో కాజా, రెవిన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# శివరాత్రి సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 26న జరుపుకునే శివరాత్రి పండుగ పురస్కరించుకుని "త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ " సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత మరియు అనుబంధ గ్రంథాల ప్రచారం, శివరాత్రి పండుగ పై ప్రచారం చేయడం జరిగింది.

**శివరాత్రి పండుగ విశిష్టత:**

శివలింగం పైన ఉన్న "మూడు విభూతి రేఖలు జీవాత్మ ఆత్మ పరమాత్మలకు గుర్తు" అని, ఆత్మ ను ఆరాధిస్తే జీవుడు మోక్షం పొందుతాడు అని, అందుకే "మధ్య లో ఉండే విభూతి రేఖకు ఎర్రని బొట్టు పెడుతారు".. మూడు ఆత్మ ల వివరణ తెలుసుకోవడం ఆధ్యాత్మికం లో ముఖ్యమైన విషయం అని తెలిపారు. శివరాత్రి జాగరణ అంటే మాయ పట్ల జాగృతి కలిగి జ్ఞానం పొంది ఇతరులకు కూడా దైవ జ్ఞానం ను తెలియజేయడం అని అర్థం. అందుకే శివరాత్రిని మోక్ష రాత్రి అని అంటారు. కావున అందరూ మోక్షం పొందాలి అనేదే శివరాత్రి పండుగ యొక్క ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. జీవితం లో ఒక సంవత్సర కాలం గడిచి పోయినది అని గుర్తు చేయడానికి ఈ పండుగలు వస్తున్నాయి అని అర్థం చేసుకోవాలి విలువైన సమయాన్ని, ఆయుష్షును దైవ ధ్యాసలో ఉంచాలి అనేదే ఈ పండుగ ల అంతరార్థం. కార్యక్రమం లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మల మడుగు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు రంగనాయకులు వెంకట్ రెడ్డి, అమరావతి, మల్లేశ్వరి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత పర్యాటక కేంద్రం గండికోట

**రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్**



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డిలతో కలిసి గండికోట పర్యాటక కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్. గండికోట పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా అక్కడ చేపట్టాల్సిన నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, సంబందిత అధికారులతో చర్చించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్.పర్యాటక అభివృద్ధి ప్రణాళికలో భాగంగా మొదటగా ఒబేరాయ్ స్టార్ హోటల్ నిర్మించే ప్రాంతాన్ని, గండికోట రిజర్వాయర్ బ్యాక్ వాటర్, గార్జ్, గార్జ్ వ్యూ పాయింట్, అడ్వెంచర్ ప్రాంతంలో రోప్ వే నిర్మాణం చేపట్టే ప్రాంతం, గ్లాస్ బ్రిడ్జ్ నిర్మించనున్న ప్రాంతం, మాధవరాయస్వామి గుడి, గండికోట లోని దాన్యాగారం, సన్ సెట్ పాయింట్ తదితర ప్రాంతాలను సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్. గండికోట పర్యాటక ప్రాంతాలను తిలకించి ఆనందం వ్యక్తం చేస్తూ ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ఇక్కడ వనరులు పుష్కలంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ తోపాటు పాల్గొన్న స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, టూరిజం అధికారి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలి

### ఎంపీడీవో రమణారెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండల పరిధిలో బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసిన అభ్యర్థులకు నేడు ఉదయం 10:30 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణారెడ్డి తెలిపారు, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఎంపీడీవో కార్యాలయంలో హాజరుకావాలని ఆయన తెలిపారు. దరఖాస్తు సమయంలో పేర్కొన్న సర్టిఫికెట్లను రెండు జతల జిరాక్స్ కాపీలను కూడా తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఆయా బ్యాంకుల పరిధిలో మంజూరైన యూనిట్లకు పంచాయతీల వారీగా ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

### పిల్లల అభివృద్ధి, ప్రారంభ సంవత్సరంపై ప్రాముఖ్యత
### సిడిపిఓ వి.సునీత



వేంపల్లె, మేజర్‌న్యూస్: జ్ఞానజ్యోతి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల అభివృద్ధి, ప్రారంభ సంవత్సరం ప్రాముఖ్యతను జాతీయ విద్యావిధానం తెలియజేస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వయసుకీ తగిన ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ) ప్రీ స్కూల్ కృత్యాలు, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ అందించిన ప్రీ స్కూల్ కిట్లను ఉపయోగించడం, అంగన్వాడీ విద్యా ప్రణాళికను అమలు చేయడంలో సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వర్ణలత, నాగరత్న, ఎంఇఓ స్టాలిన్, పాఠశాల హెచ్‌ఎం శివమునెమ్మ, డిఆర్పీలు ప్రతాప్ రెడ్డి, రాజు, దస్తగిరి పాల్గొన్నారు.

## మార్చి 8న లక్నోలో ఎల్ఐసి శ్రామిక మహిళా జాతీయ సదస్సు

### డివిజన్ కన్వీనర్ పి.వసుప్రద



కడప సిటీ, మేజర్‌న్యూస్ : ఎల్ఐసి శ్రామిక మహిళా జాతీయ సదస్సు మార్చి 8 న లక్నోలో జరుగుతోందని లిశ్రామిక మహిళా కడప డివిజన్ కన్వీనర్ పి.వసుప్రద తెలిపారు. శ్రామిక మహిళా జాతీయ సదస్సు పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూదేశ ఆర్థిక రంగంలో మారిన పరిస్థితుల్లో బీమా రంగం ఎదుర్కొంటున్న సమస్యలని జాతీయ సదస్సు చర్చిస్తుందని అన్నారు. సంస్కరణలు అమలైన 25 సంవత్సరాల కాలంలో ప్రభుత్వాల విధానాలు శ్రామిక మహిళల జీవితాల్లో గొప్పగా మార్పు తేలేదని అన్నారు. ఇప్పటికీ సమాన పనికి సమానమైన వేతనం, కనీస వేతనాలు అనేక రంగాల్లో అమలు కావడం లేదని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు చట్టసభల్లో ఆమోదం పొందినా, అది తక్షణం అమలులోకి వచ్చే అవకాశం లేదన్నారు. వీటితోపాటు బీమా రంగంలోని మహిళల ప్రత్యేక సమస్యల్ని కూడా సదస్సు చర్చిస్తుందని అన్నారు. ఎల్ఐసి లో నూతన నియామకాలు, తమ యూనియన్ కు గుర్తింపు, బీమా రంగంలోకి విదేశీ కంపెనీల ప్రవేశం వంటి అంశాలపై భవిష్యత్తు కార్యాచరణను సదస్సు నిర్ణయిస్తుందని అన్నారు. ఈ పోస్టర్ రిలీజ్ కార్యక్రమంలో యూనియన్ నేతలు రఘునాథరెడ్డి, అవధానంన శ్రీనివాస్, అమీనా పర్వీన్, వారిజాతమ్మ, లీలా లక్ష్మి, పద్మజాలత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అభివృద్ధికి కృషి : రితీష్ రెడ్డి



కాశినాయన, మేజర్‌న్యూస్: బద్వేలు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధికి నావంతుగా కృషి చేస్తున్నట్లు తెలుగు దేశం పార్టీ బద్వేలు నియోజ కవర్గ సమన్వయ కర్త రితీష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బద్వేలులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నేతలు ఎరసాల కృష్ణారెడ్డి, బి.కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి,రమణారెడ్డి, రామ మోహన్ రెడ్డి,పాణ్యం సత్యం, హర్షవర్ధన్ రెడ్డి, జయరాం గౌడ్ కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాలకు చెందిన దాదాపు 30 మంది పాత్రికేయులు రితీష్ రెడ్డిని కలిశారు. ఈసందర్భంగా వారు పది సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం ధరకాస్తులు చేసుకుంటున్నామని, ఏఒక్కరు మాకు స్థలాలు ఇవ్వలేదని తమరు మా విన్నపాన్ని మన్నించి ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రం అందించారు. అందుకు రితీష్‌రెడ్డి సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల నిత్యం ప్రజా సమస్యలపై జీత భత్యాలు లేక పోరాటం చేస్తూ అగమ్యగోచరంగా జీవనం సాగిస్తున్న విషయాన్ని నా పాదయాత్రలో గుర్తించామన్నారు. అప్పుడే చెప్పాను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే వారి సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పానని,ఇచ్చిన మాటకు కట్టుబడి మీకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా అందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి,ఇల్లు మంజూరు చేయిస్తామన్నారు.నాలుగు మండలాల పాత్రికేయులు ఒకే కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి ఉండాలని వారి శ్రమకు తగిన ఫలితం త్వరలోనే నావంతు కృషిచేసి వారికి తగు న్యాయం చేకూరుస్తా నని హామీ ఇవ్వడం జరిగింది. అందరివి నతిపత్రాలు తీసుకుని ఆర్డీఓ, తహశీల్దార్లకు పంపి వారి ద్వారా పంపిణీకి కృషి చేస్తామన్నారు.ఇంటిస్థలాలు ఇచ్చి కాలనీ నిర్మిస్తే ఆకాలనీకి శ్రీ బిజీవేముల వీరారెడ్డి జర్నలిస్టు కాలనీగా ఏర్పాటు చేస్తామని పాత్రికేయులు చెప్పగా త్వరలో మీ కళలను సాకసరం చేసి చూపుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పోరుమామిళ్ల, కాశినాయన, కలసపాడు, బి.కోడూరు మండలాల్లో ని ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రైతులకు విశిష్ట సంఖ్య తప్పనిసరి

### వ్యవసాయ అధికారి శ్రీదేవి



చెన్నూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలు పొందాలంటే భూమి పట్టాదారు పాసుబుక్ కలిగిన ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెన్నూరు మండల వ్యవసాయ అధికారి కే.శ్రీదేవి సూచించారు. మంగళవారం మండలంలోని చెన్నూరు, శివాలపల్లి, ఉప్పరపల్లి, కొక్కరాయపల్లి గ్రామాలో రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య రిజిస్ట్రేషన్ నమోదు ప్రక్రియను వ్యవసాయ అధికారి పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు ద్వారా కేంద్ర ప్రభుత్వం 14 అంకెల ప్రత్యేక విశిష్ట సంఖ్య ఆధార్ కార్డు తరహాలో (యూనిక్ ఐడి )రైతులకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. గుర్తింపు సంఖ్య నమోదు ద్వారా పియం కిసాన్, అన్నదాత సుఖీభవ,రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు,పంటల భీమా,పెట్టిబడి సాయం వంటివి పథకాలు వర్తిస్తాయన్నారు.కావున ప్రతి రైతు తప్పకుండ రైతు విశిష్ట సంఖ్య నమోదు చేపించుకోవడమే కాకుండా మిగత రైతులకు కూడా తెలిపాలని సూచించారు. ఈ నమోదు కార్యక్రమంలో ఆయా రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

### వార్డులలో సమస్య లేకుండా చూస్తాం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో సమస్య లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు వార్డు కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ పేర్కొన్నారు. వాటిలో భాగంగా మంగళవారం మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మరియు చైర్మెన్ వరప్రసాద్ అన్న ఆదేశాల మేరకు వార్డ్ లోని సమస్యలను గుర్తించి త్వరగా పరిష్కరించే దిశగా మునిసిపల్ కమీషనర్ తో కలిసి వార్డ్ లో పర్యటించి పరిష్కరించడం జరిగింది, అలాగే కొన్ని సమస్యలకు పరిష్కారం కొరకు పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి ఎంపీ నిధులు మంజూరు చేయిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్"

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి డిమాండ్




కడప సిటీ, మేజర్‌న్యూస్ ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు విజయజ్యోతి కూటమి ప్రభుత్వాన్ని (టీడీపీ, జనసేన,బీజేపీ) డిమాండ్ చేశారు. మంగళవారం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు ఎన్.డి. విజయ జ్యోతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అధ్వర్యంలో థాలీ భజావో కార్యక్రమం పేరిట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ప్లేట్లు - స్పూన్ల తో పెద్ద శబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులతో, కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 8 నెలలు, 6 రోజులు. (12-6-2024 నుండి 18-2-2025) ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయలేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారు. నిరసన కార్యక్రమంలో నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్, కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్యా , జమ్మల మడుగు అసెంబ్లీ కోఆర్డినేటర్ శివ మోహన్ రెడ్డి, కమలాపురం అసెంబ్లీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, పులివెందుల అసెంబ్లీ కోఆర్డినేటర్ ధ్రువ కుమార్ రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, కదిరి ప్రసాద్ గౌడ్ కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, మహబూబ్ బాషా (మాస్) చిన్న కుల్లాయప్ప, గిద్దలూరు గౌరీ, శివకుమార్, మల్లికార్జునరెడ్డి, ప్రసాద్ రెడ్డి, పిడి సంజయ్ కాంత, హమీద్, రహమతుల్లా ఖాన్, కమల్ భాష, జహుర్, అహ్మద్, సయ్యద్ గౌస్ పీర్, రఫీఖ్ ఖాన్, ముబారక్, శ్యామలమ్మ, సాయి కృష్ణ, గఫార్, యశ్వంత్, ఫైరోజ్, చంద్రశేఖర్ రెడ్డి, దినకర్ రెడ్డి, ఖాజా పీర్, వంశీ, అనిల్ కుమార్ రెడ్డి, హరిప్రసాద్, సిద్ధిఖ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూల నిర్వహణ



ముద్దనూరు, మేజర్‌న్యూస్: బిసి కార్పొరేషన్ ద్వారా అందించే సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందారెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలానికి కేటాయించిన 32 సబ్సిడీ యూనిట్లకు గాను 315 మంది దరఖాస్తు చేసుకోగా 235 మంది ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావడం జరిగింది అన్నారు. బ్యాంకుల మేనేజర్లు, వారి ప్రతినిధులు ఇక్కడికి విచ్చేసి దరఖాస్తులను పరిశీలించి, దరఖాస్తుదారులను ఇంటర్వ్యూ చేయడం జరిగిందని వివరించారు. అన్ని గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు ప్రాథమిక పరిశీలన చేసిన అనంతరం ఇంటర్వ్యూలు ప్రారంభించడం జరిగిందని ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి వివరించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

## వైద్య సేవలు అందించిన డాక్టర్ గురుఅభిలాష్



వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక డాక్టర్ ఎస్ఎఫ్ బాషా హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వేంపల్లె పట్టణంలోనీ ప్రజలు, చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు విచ్చేశారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గురుఅభిలాష్ వైద్య సేవలు అందించారు. అలాగే దాదాపు 150 మందికి ఉచితంగా పరిక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 30 మందికి అభిలాష్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కీ రెఫర్ చేసినట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ షాహీన్, వైస్ ఎంపిపి బాబా షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యూటీఫికేషన్‌లో భాగంగామొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు బ్యూటీఫికేషన్‌లో భాగంగా ప్రొద్దుటూరు రోడ్డులోని డివైడర్‌లో పూల మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ యాపరాల చిన్న, యాపరాల లక్ష్మీనారాయణ, బండి అమర్నాథ్, తుపాకుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు ఆట వస్తువుల వితరణ



వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలములోని కనుమ క్రింద కొట్టాల గ్రామములోని ఎంపీపీ స్కూల్ నందు యురేనియం ప్రాజెక్ట్ లోని ఎస్ ఎం ఎస్ కంపెనీ తరపున ఖలీల్ సౌదాగర్, చీఫ్ విజిలెన్సు ఆఫీసర్, సురేష్ బాబు, డిజిఎంహెచ్ఆర్ రామకృష్ణ, ఎస్ ఆర్ మేనేజర్, పవన్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మరియు సింగం సురేష్ రెడ్డి, కో ఆర్డినేటర్‌లు పిల్లలకు వివిధ ఆట వస్తువులను హెడ్ మాస్టర్ శ్రీ మల్లికార్జున సమక్షంలో బహుకరించడమైనది. క్రీడలు పిల్లల జీవితాలలో ప్రధాన పాత్ర పోషిస్తాయని, వారు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఎదిగేందుకు ఉపయోగపడుతాయని,పిల్లలు చదువులో కూడా ఎంతో చురుకుగా ఉంటారని ఖలీల్ సౌదాగర్ తెలిపారు. తల్లితండ్రులు పిల్లలను చదువుతో పాటు క్రీడలలో కూడా ప్రోత్సహించాలని సూచించారు.

# ఫిక్స్డ్ డిపాజిట్లపై అధిక వడ్డీలను పొంది సద్వినియోగం చేసుకోవాలి




ఖాజీపేట,మేజర్‌న్యూస్: ఖాజీపేటలో కెనరా బ్యాంక్ వారు ఫిక్స్డ్ డిపాజిట్లపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. కెనరా బ్యాంక్ రీజినల్ హెడ్ కే. మురళీమోహన్ ఆదేశాల మేరకు మంగళవారం నాడు ఫిక్స్డ్ డిపాజిట్ లపై, కెనరా ఏంజెల్ అకౌంట్‌లపై ఖాజీపేట గ్రామంలో డోర్ టు డోర్ క్యాం పెయిన్ నిర్వహించారు. అధిక వడ్డీలకు ఆశపడి మోసపూరిత సంస్థల్లో డబ్బులు పెట్టి నష్టపోవద్దు అనీ, ఫిక్స్డ్ డిపాజిట్ లపై మా బ్యాంక్ ఇస్తున్న అధిక వడ్డీ రేట్లు ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్ర మంలో సర్కిల్ ఆఫీస్ ప్రతినిధి వెంకటపూర్ణ, రీజనల్ ఆఫీసు ప్రతినిధి జి.సురేష్, బ్రాంచ్ మేనేజర్ కే.సందీప్ కుమార్, మేనేజర్ కే.హుస్సేన్‌బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి రుణాలకు దరఖాస్తుదారులకు నేడు ఇంటర్వ్యూలు : ఎంపిడివో

మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గంలోని బిసి కులాలకు చెందిన నిరుద్యోగులు రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు నేడు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు మైదుకూరు ఎంపిడివో పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలను స్థానిక ఎంపిడివో కార్యాలయంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తామన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం, కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంటు, విద్యార్హత పత్రములు ఒరిజినల్, జిరాక్సు కాఫీలను తీసుకొని ఇంటర్వ్యూలకు హాజర కావాలని తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు ఆదిరెడ్డి పల్లి, వనిపెంట, విశ్వనాధపురం, నంద్యాలంపేట, అన్నలూరు, శివాపురం, పప్పనపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు మైదుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మైదుకూరులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని అలాగే మధ్యాహ్నం 2 గంటలకు గంజికుంట, తిప్పిరెడ్డిపల్లె, మిట్టమానుపల్లి, తువ్వపల్లి, యస్.యర్రబల్లి, డాన్‌ఖాన్‌పల్లె, పప్పనపల్లి గ్రామ పంచాయతీ ప్రజలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపిడివో తెలిపారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమం




పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం లోని ఎర్రబల్లి మరియు పెద్దరంగాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి పులివెందుల జి నాగలక్ష్మి గారు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పులివెందుల వారు రైతులతో ప్రతి ఒక్క రైతు వాళ్ళ భూమి పాస్బుక్ మరియు ఆధార్, మరియు వారి ఆధారకు లింక్ అయినా ఫోన్ తీసుకొని వారి యొక్క గ్రామానికి సంబంధించిన రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ (14అంకెల విశిష్ట సంఖ్య నమోదు) తప్పకుండా చేయించుకోవాలని తెలియజేశారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందే పథకాలు రాయితీలు పెట్టుబడి మరియు ఎరువుల రాయితీలు పంటల భీమా పంటలకు కనీస మద్దతు ధర పంటల రుణాలు వివిధ రకాల సేవలకు ఉపయోగించుకోవచ్చని తెలియజేశారు. కావున ప్రతి ఒక్క రైతు తమ ఆధార్ కార్డు మొబైల్ నెంబరు తీసుకొని వారి యొక్క గ్రామ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారితో పాటు. ఎంపిఈఓ, ఏ.ఎలీషా గ్రామ సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది.

# వీధి కుక్కల దాడిలో నాలుగు మేకలు మృతి



వేంపల్లె, మేజర్‌న్యూస్: వీధి కుక్కలు దాడిలో నాలుగు మేకలు మృతి చెందిన ఘటన మంగళవారం వేంపల్లెలో జరిగింది. వేంపల్లెలోని కడప రోడ్డులో నివాసం ఉంటున్న వెంకట సుధాకర్ అనే వ్యక్తి కుటుంబ ఆర్థిక అవసరాల కోసం మేకలను సాకడం జరుగుతున్నది. అయితే మంగళవారం తెల్లవారుజామున ఇంటి వద్ద ఉన్న మేకలపై వీధి కుక్కలు దాడి చేసి గొంతు కొరకడంతో నాలుగు మేకలు మృతి చెందినట్లు బాధితుడు వెంకట సుధాకర్ తెలిపారు. కుటుంబాన్ని పోషించుకొనేందుకు మేక పిల్లలను కొనుగోలు చేసి పెంచుకొంటున్నట్లు బాధితుడు తెలిపాడు. వీధి కుక్కలు స్వైర విహారం చేసి మేకలపై దాడి చేయడంతో మృతి చెందాయాని వాపోయాడు. నాలుగు మేకలు కుక్కల దాడిలో మృతి చెందడంతో రూ దాదాపు 50 వేలు నష్ట పోయినట్లు చెప్పారు. అప్పులు తెచ్చుకొని మేకలను కొనుగోలు చేసుకొని మేపు కొంటున్నానని బాధితుడు చెప్పారు. కుక్కల వలన మరింత నష్ట పోయానని కాబట్టి ప్రభుత్వం నుండి తనకు నష్ట పరిహారం వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరారు. వీధి కుక్కలు ఎక్కువ కావడంతో వాహనాల్లో, నడుచుకొంటూ వెళ్ళుతున్న మనుషులపై కూడ వీధి కుక్కలు దాడులు చేసి గాయ పరుస్తున్నాయి. వేంపల్లెలో వీధి కుక్కలు లేకుండా అధికారులు చర్యలు తీసుకొవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కార్పొరేషన్ రుణాలకు పూర్తయిన ఇంటర్వ్యూలు



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ప్రభుత్వం చిరు వ్యాపారులకు, స్వయం ఉపాధి వారికి, రాయితీతో కూడిన ఋణాలను ఇచ్చి ఆర్థికంగా చేయూతనివ్వడానికి సంకల్పించింది. గత ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా ఒక్కసారి కూడా రాయితీతో కూడిన రుణాలను ఇవ్వటానికి ముందుకురాలేదు. ఇప్పటి తెలుగు దేశం ప్రభుత్వం ఆ అవకాశం కల్పించడంతో ఖాజీపేట మండలంలో దాదాపు ఆరువందల మందికి పైగా రుణాలకోసం దరఖాస్తు చేశారు. అందులో అర్హత కలిగినవారికి రుణాలను అందించటానికి మంగళవారం ఖాజీపేట బాధ్య ఎంపిడిఓ రమణ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకర్లతో కలిసి ఇంటర్వ్యూలని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమణ మాట్లాడుతూ ఖాజీపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నందు ఈరోజు మండలంలోని ఆరు బ్యాంకులకు సంబంధించిన దాదాపు 640 మందికి బ్యాంకు రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించామని, రుణాలకి అర్హులయిన వారి వివరాలు నోటీస్ బోర్డు నందు ప్రచురింపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకు మేనేజర్లు, ఎంపిడిఓ ఆఫీసు సిబ్బంది, ఖాజీపేట వెల్ఫేర్ అసిస్టెంట్ హేమలత మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో రెవెన్యూ సేవలు

## ఇంచార్జి తహశీల్దార్ గంగయ్య



రాజుపాళెం, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రత్యేక గ్రామ రెవెన్యూ సదస్సు ద్వారా రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని ఇంచార్జితహశీల్దార్ గంగయ్య పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని గ్రామ సచివాలయంలో గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా ఇంచార్జి తాహశీల్దార్ మాట్లాడుతూ రైతుల అందించిన భూ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు షెడ్యూల్ ప్రకారం గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తామన్నారు ఈ సదస్సులో రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు ఈ కార్యక్రమంలో భూ రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సతీష్ కుమార్ ఇంచార్జి డిప్యూటీ తాహశీల్దార్ మస్తాన్ వల్లి మండల సర్వే అధికారి విజయభాస్కర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ గ్రామ రెవెన్యూ అధికారి కృష్ణమూర్తి రైతులు పాల్గొన్నారు

# బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు



జమ్మలమడుగు (మైలవరం) మేజర్‌న్యూస్: మండల పరిషత్ కార్యాలయము లో మైలవరం నందు బిసి,కాపు,రెడ్డి, ఈబిసి కార్పొరేషన్లకు సంబంధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగినది అని ఎండిఓ రామచంద్రారెడ్డి తెలిపారు.మండలంలోని 380 మంది దరఖాస్తు చేసుకోగా ఇంటర్వ్యూకు 258 మంది హాజరైనారు అని తెలిపారు.ఎండిఓ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వారు చేసే వ్యాపారం మరియు వారి సివిల్ స్కోర్ ను బట్టి వాళ్లకు బ్యాంకు వాళ్ళు రుణాలు మంజూరు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం మండలంలోని అని బ్రాంచ్ మేనేజర్లు సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

### రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను వేగంగా పరిష్కరించాలి
### క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హత మేరకు భూవివాదాలను నాణ్యతగా పరిష్కరించాలి
### ప్రజలకు న్యాయం జరగాలి - మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించండి - జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



సుండుపల్లె, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా మరియు రెవెన్యూ సదస్సులో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై నిర్లక్ష్యం వీడి.. త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సుండుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ మరియు రెవిన్యూ సదస్సుల్లో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారం ప్రగతిపై తహసీల్దార్, ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏలతో సమీక్షించారు. ఇందులో భాగంగా భూమి సమస్యలపై సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలు ఎన్ని, పరిష్కరించినవి ఎన్ని, పెండింగ్లో ఉన్నవి ఎన్ని అని తాసిల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించగా మండలంలో మొత్తంగా భూమి సమస్యలపై 506 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ దైవాదీనం కలెక్టరుకు వివరించారు. గ్రామాలలో అంశాల వారీగా అర్జీలు పెండింగ్ ఉండడానికి గల కారణాలను విఆర్ఓ, విఆర్ఏ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో విచారణ చేసి అర్హత మేరకు వేగంగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా అర్జీల పరిష్కారంలో శ్రద్ధ చూపకుండా ప్రగతిలో వెనకబడిన తిమ్మసముద్రం, జి రెడ్డిగారిపల్లి, ముదుంపల్లి, బాగంపల్లి వీఆర్ఓ, వీఆర్ఏలకు షోకాస్ నోటీసులు జారీ చేస్తున్నామన్నారు. మూడు రోజులు లోపల ప్రగతి చూపకపోతే తప్పనిసరిగా శాఖా పరంగా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరు మాట్లాడుతూ భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడం మన అందరి బాధ్యత. ఈ సదస్సులో వచ్చిన మొత్తం అర్జీలను నాణ్యతగా పరిష్కరించడమే అధికారుల లక్ష్యం కావాలి. ఇంకను పెండింగ్ ఉన్న వాటిని అంశం వారీగా ఎస్ఎల్ఏ పరిధి లోగా పరిష్కరించాలని సూచించారు. వచ్చిన అర్జీలలో మ్యూటేషన్స్, అసైన్మెంట్, ఆర్ఓఆర్, భూసేకరణ, దారి సమస్యలు, ఫౌతి కేసులు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు, డిస్ప్యూట్స్, సివిల్ కేసులు తదితరాలను సమీక్షించి తీసుకోవల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. క్షేత్ర స్థాయికి వెళ్తే భూసేకరణ, దారి సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. 3 రోజుల్లో దారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అర్హులకు ఖచ్చితంగా న్యాయం జరగాలి. అర్జీల పరిష్కారంలో నాణ్యత, వేగం రెండూ ముఖ్యం. పరిష్కరించలేని అర్జీలకు వాస్తవ కారణాలతో స్పష్టమైన నివేదిక రూపొందించి అర్జీలను పరిష్కరించాలని చెప్పారు. మండలంలో ప్రభుత్వ భూములను ఎక్కడైనా ఆక్రమణ జరిగినట్లు గుర్తిస్తే వెంటనే తొలగించి స్వాధీనం చేసుకోవాలని సూచించారు. తప్పనిసరిగా ప్రభుత్వ భూములకు వాటికి రక్షణ కల్పించాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. అనంతరం సుండుపల్లె-3 పరిధిలో యర్రగుట్ట ప్రాంతంలో స్మశాన వాటిక ఏర్పాటు నిమిత్తం క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. స్మశాన వాటికకు భూమి కేటాయించాలని గ్రామస్తులు కోరుతున్నట్లు తాసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు అక్కడ 1.18 ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్టు తాసిల్దార్ వివరించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ గ్రామస్తుల సౌకర్యార్థం అదే ప్రాంతంలో స్మశాన వాటిక నిమిత్తం భూమి కేటాయింపునకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. అలాగే ఆ ప్రాంతంలో మట్టి అక్రమంగా తరలిస్తున్నట్టు దృష్టికి వచ్చిందని.. అలాంటి వారిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కూడా తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, మండల సర్వేయర్, విఆర్ఓ, విఆర్ఏ లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు గుర్తింపు సంఖ్య నమోదును తప్పనిసరిగా చేసుకోవాలి

### ఏడిఏ నరసింహారెడ్డి



కమలాపురం, మేజర్ న్యూస్ రైతులు వారి ఆధార్ నెంబరు, ఆధార్ అనుసంధానిత ఫోన్ నెంబరు, భూమి రికార్డుల వివరాలను తీసుకుని వారి గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో సిబ్బందికి అందించి తప్పనిసరిగా రైతు గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవాలని ఏ డి ఏ నరసింహారెడ్డి మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి తెలిపారు మంగళవారం మండల పరిధిలోని ఎల్లారెడ్డిపల్లి చదిపిరాల రైతు భరోసా కేంద్రాలలో జరుగుతున్న రైతు గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత భూమి గల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య. అని తెలిపారు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందనారు. కావున ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమి గల రైతును గుర్తించడంలో తోడ్పడి వారికి ప్రభుత్వం నుంచి వచ్చు వివిధ సబ్సిడీలు పంటల బీమా వంటి ప్రయోజనాలను పొందేలా చేస్తుందనారు . ప్రభుత్వ పథకాలు నిరవధికంగా పొందేందుకు భూ ఆధార్ రైతు పథకాలైన పీఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ, పంటల బీమా పంట రుణాలపై వడ్డీ రాయితీ, సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు తదితర పథకాలను నేరుగా పొందే వీలు కలుగుతుందని తెలియజేశారు. కావున ప్రతి రైతు వెంటనే తమ వివరాలు నమోదు చేసుకుని వారి కుటుంబంలోని భూమి హక్కుదారులతోపాటు వారి గ్రామంలోని ఇతర రైతులు వారి గ్రామంలోనే భూమి ఉండి ఇతర ప్రదేశాల్లో నివసించే భూహక్కుదారులందరూ నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

### పొలం పిలుస్తోంది

చదిపి రాళ్ల గ్రామ పొలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పెసర , నూగు మరియు కొర్ర పంటలను మండల వ్యవ సాయ అధికారి సరస్వతి పరిశీలించారు సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఫార్మర్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు మహేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ట్రాలీ కింద పడి మహిళ మృతి



రాజుపాళెంమేజర్ న్యూస్: మండల పరిధిలోని పర్లపాడు గ్రామానికి చెందిన దారాల ఆరోగ్యమ్మ( 52 )అనే మహిళ ట్రాక్టర్ ట్రాలీ కింద పడి మంగళవారం మృతి చెందినట్లు రాజుపాళెం ఎస్ఐకె.వెంకటరమణ తెలిపారు ఆ గ్రామానికి చెందిన రైతు పొలంలో శనగ కోతకు కూలి పని కోసం వెళ్లిన ఆరోగ్యమ్మ పొలం వద్దనే ఉన్నట్రాక్టర్ ట్రాలీ వద్ద సేద తీరుతుండగా డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ట్రాక్టర్ ను తోలడంతోఈసంఘటనచోటుచేసుకుందన్నారు ట్రాలీ కింద పడిన ఆరోగ్యమ్మకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు లోని ప్రవేటు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు అక్కడివైద్యులు ఆమె మృతి చెందినట్లు తెలపడం జరిగింది అన్నారు ఈ సంఘటనపై మృతురాలు కుమారుడు ధారాల చెన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు

# అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి కార్యక్రమం పై శిక్షణ



ఖాజీపేట, మేజర్‌న్యూస్ :మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు మంగళవారం నాడు ప్రభుత్వం నిర్వహిస్తున్న జ్ఞానజ్యోతి కార్యక్రమంపై శిక్షణా కార్యక్రమాన్ని ఖాజీపేట ఆదర్శ పాఠశాల నందు ఖాజీపేట యం.ఇ.ఓలు నాగస్వర్ణలత, సత్యనాగరాజు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ నరసింహులు ప్రారంభించారు. అంగన్వాడీ సెంటర్లకి పిల్లలని పంపాల్సిన ఆవశ్యకత తల్లిదండ్రులకి వివరించి వచ్చిన పిల్లలకి చేయాల్సిన బోధనా పద్ధతుల గురించి , వారికి అందిస్తున్న పోషకాహారం గురించి తెలియచేయటం ఈ జ్ఞానజ్యోతి కార్యక్రమ ఉద్యేశ్యం. ముఖ్యంగా అంగన్వాడీ పిల్లలకి కార్యకర్తలు అవలంభించాల్సిన బోధనా పద్ధతుల గురించి ఆరు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. మండలంలోని 84 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్న ఈ రోజు కార్యక్రమంలో పాలోన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పిలు టి. జానకిరామ్, కె.వి. సుబ్బారెడ్డి, ఎన్. సుమన్, పి. భారతి, ఏ. రమాదేవిలు పాల్గొన్నారు.

# బీసీ రుణాల కొరకు నిర్వహించిన ఇంటర్వ్యూలు

### బీసీ వర్గాల అభివృద్ధికి సహాయపడడం కొరకే రుణాలు
### మండల పరిషత్ అధికారి రఘురాం.



వల్లూరు, మేజర్‌న్యూస్ : బీసీ రుణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు మండల పరిషత్ అధికారి రఘురాం తెలిపారు, వల్లూరు మండల పరిధిలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు బిసి రుణాల కోసం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎంపీడీవో రఘురాం మాట్లాడుతూ బీసీ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించి బీసీ వర్గాల అభివృద్ధికి సహాయపడే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు, ఈ రుణాలు వ్యాపార, వృత్తి, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా ఉపయోగపడతాయని, 137 మంది దరఖాస్తుదారుల్లో 104 మంది దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరైనట్టు తెలిపారు..

# రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : బ్రహ్మంగారిమఠం మండలం పలు గురాళ్లపల్లె పంచాయతీ ఎర్రంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతా లక్ష్మణ హనుమత్సమేత శ్రీరామచంద్ర స్వామి మరియు సీతమ్మల బొడ్డురాయి ఈశాన్యం ఆగ్నేయం నైరుతి వాయువ్య మూల రాళ్ల దేవతల ధ్వజ శిఖర కలిశ కుంభాభిషేకం నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవమునకు మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ముందుగా వారికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా గ్రామస్తులు బాణా సంచాలు పేలుస్తూ భాజా భజంత్రీలతో ఘనస్వాగతం పలికారు అనంతరం వారిని వేద పండితుల ఆశీర్వచనముల మధ్య ఆలయ నిర్వాహకులు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్ సోదరుడు పుట్టా ప్రభాకర్ యాదవ్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులురెడ్డి, యువ నాయకులు కానాల మల్లికార్జున్ రెడ్డి, మేకల సుధాకర్, నాగయ్య యాదవ్ బాల దుగ్గిరెడ్డి, ఎర్రంపల్లె గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ సీఎం రమేష్ జన్మదిన వేడుకలు



వేంపల్లి, మేజర్‌న్యూస్: అనకాపల్లి ఎంపీ కేంద్ర రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్ నాయుడు జన్మదిన వేడుకలను స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. భాజపా జిల్లాప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో రాజీవ్ నగర్ కాలనీ లో ఉన్న అమ్మ అనాథ వృద్ధుల శరణాలయంలో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి అన్నవితరణ తో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి,సుస్మా, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, మండల శాఖ అధ్యక్షుడు యం. ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కటిక వెంకటేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మునగల చంద్ర, ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముద్ది శివకృష్ణ, విష్ణు వర్ధన్ ,మణి, శ్రీను పవన్, కేశవ ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రమేష్ జన్మదిన వేడుకలు



లింగాల, మేజర్‌న్యూస్ : అనకాపల్లి ఎంపీ కడప జిల్లా వాస్తవ్యుడు ప్రముఖ పారిశ్రామికవేత్త అయినా సీఎం రమేష్ జన్మదిన వేడుకలు పులివెందుల సమీపంలోని లింగాల దగ్గర ఉన్నటువంటి దీనబంధు మానసిక బుద్ధి మాంద్యుల ఆశ్రమంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ మార్కెట్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాబంధు అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన వ్యక్తి సీఎం రమేష్ గారిని తెలిపారు. అలాగే రాష్ట్ర సంస్కృతి శాఖ కన్వీనర్ భాను ప్రకాష్ మాట్లాడుతూ సీఎం రమేష్ మానవత్వం ఉన్నటువంటి మనిషిగా కొనియాడారు. అలాగే కన్వీనర్ తీరా మహేష్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు అందరిని కుటుంబ సభ్యులుగా భావించే సీఎం రమేష్ జన్మదిన వేడుకలలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు . ఈ కార్యక్రమం లో మానసిక బుద్ధి మాంద్యులకు బ్రెడ్,పండ్లు, పంపిణీ చేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో పులివెందుల అధ్యక్షుడు వై.నవీన్,ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పగడాల రాజశేఖర్, విష్ణు యాదవ్, కృష్ణ ,రమణారెడ్డి తదితరులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లుతున్న వైద్యులకు ఘనంగా సన్మానం



వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న వైద్యులైన స్వాతి సాయి, నిజాముద్దీన్‌లు బదిలీ కావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఆరోగ్య సిబ్బంది ఘనంగా సన్మానించారు, తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న డాక్టర్ స్వాతి సాయి కర్నూలు మెడికల్ కళాశాలలో ఎండి జనరల్ మెడిసిన్ గా చేరారు. అలాగే డాక్టర్ నిజాముద్దీన్ సిద్దార్థ మెడికల్ కళాశాలలో (పైథాలజీ) ఎండీగా చేరారు. ఈ నేపథ్యంలో మంగళ వారం ఆరోగ్య సిబ్బంది వైద్యులను శాలువతో సత్కరించి పాత జ్ఞాపకాలతో వైద్యులను కొనియాడారు. నీట్ పిజీ 2024 నందు ప్రతిభ చూపి ఇన్ సర్వీస్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో రాణించడం గర్వకారణమని ఆరోగ్య సిబ్బంది అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం, పులివెందుల డివిజన్ మెడికల్ ఆఫీసర్స్ శివ ప్రసాద్, మొహమ్మద్ తహ, శరణ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కనీస వేతనం 26,000 ఇవ్వాలి : సిఐటియు



జమ్మలమడుగు (ప్రొద్దుటూరు) మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు పశు వైద్య కళాశాల వర్కర్లు ఆప్కాస్ కొనసాగించాలని 26 వేల రూపాయలు వేతనాలు ఇవ్వాలని భగత్ సింగ్ కాలనీ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరము ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి మనోహర్ మాట్లాడుతూ ఆప్కాస్ ను రద్దు చేయాలని జీవో 2 విడుదల చేయడం దుర్మార్గమైన ఆలోచనని ఇది కార్మిక వ్యతిరేకమైన విధానమని అన్నారు గతంలో వైసీపీ ప్రభుత్వము కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించి ఇంటిదారి పట్టిందని మీరు కూడా కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తే మిమ్మల్ని కూడా ఇంటికి సాగనంపుతారని అన్నారు. కార్మికుల న్యాయమైన కోరికలు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కాంట్రాక్టు వ్యవస్థ తీసుకురాకుండా ఆప్కాసును యధావిధిగా కొనసాగించాలన వారందరిని పర్మినెంట్ చేయాలని ఆప్కాస్ కార్మికులందరికీ ఇచ్చిన హామీ ప్రకారము సంక్షేమ పథకాలు అమలు చేయాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని రిటర్మెంట్62 సంవత్సరాలకు పెంచాలని మహిళలకు సెలవు దినాలు ప్రకటించాలని తదితర డిమాండ్లకై ఆందోళన కొనసాగించడం జరిగింది ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ పశు వైద్య కళాశాల యూనియన్ నాయకులు ఆర్వి. సుబ్బారావు,రమణ,వి.చిన్నఓబులేసు, కేయం కుమార్, గోపాల్ దస్తగిరి రమాదేవి సుజాత సుస్మిత వీరికి మద్దతుగా యుటిఎఫ్ నాయకులు రవీంద్ర జెవివి సురేష్ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అధ్యక్షులు చండీ ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకుడు బాలసుబ్బయ్య డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథమహిళా సంఘం నాయకులు రాములమ్మ ఆటో యూనియన్ కార్యదర్శి శేఖర్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్

### ఎన్నికల్లో చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలి

### పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి,




కడప, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి, పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, జిల్లాలోని మిగిత నియోజకవర్గ ఇన్‌ఛార్జులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన హామీలన్నీ నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి విజయ జ్యోతి,పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, జమ్మలమడుగు ఇంచార్జి శివమోహన్‌రెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జి జకరయ్య,కమలాపురం ఇన్‌చార్జి అశోక్ కుమార్ రెడ్డి,కడప నగర అద్యక్షులు అఫ్జల్ ఖాన్,ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి అలీఖాన్,పులివెందుల మండలాద్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి,కమలబాషా తదితరులుకూటమి ప్రభుత్వాన్ని (టీడీపీ, జనసేన, బీజేపీ) డిమాండ్ చేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు ఎన్.డి. విజయ జ్యోతి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అధ్వర్యంలో థాలీ భజావో కార్యక్రమం పేరిట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ప్లేట్లు - స్పూన్లతో పెద్ద శబ్దం చేస్తూ మొద్దు నిద్రలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని నిద్రలేపే ప్రయత్నాన్ని కాంగ్రెస్ నాయకులతో , కార్యకర్తలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి 8 నెలలు, 6 రోజులు. (12-6-2024 నుండి 18-2-2025) ఇప్పటివరకు సంక్షేమ పెన్షన్లు, ఉచిత గ్యాస్ తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, పథకాలను అమలు చేయలేదన్నారు. కమిటీలతో, ప్రణాళికలతో కాలయాపన చేస్తున్నారన్నారు. బాబు షూరిటీ.... భవిష్యత్తు గ్యారంటీ అని... బాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా మూలన పెట్టారన్నారు. (1) యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు రూ.3000 రూపాయలు నిరుద్యోగ భృతి, (2) స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి రూ.15000 ఇస్తా మని చెప్పి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. (3) ప్రతి రైతుకు ఏటా రూ.20,000 ఆర్థిక సాయం, (4) ప్రతి మహిళకు(వయస్సులోనే 18-59) నెలకు రూ.1500 ఎరూపాయలు, (5) మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పారు కానీ ఆచరణలో మాత్రం (6) ఉచిత గ్యాస్ సిలిండర్ ఒకటి మాత్రం ఇచ్చారని అన్నారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ తో పాటు 143 వాగ్దానాలు చేశారని అయితే వాటిలో ఏ వొక్కటైనా నెరవేర్చారా? అని విజయ జ్యోతి ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చే సమయంలో ఆచరణకు సాధ్యమా? అసాధ్యమా? అని ఆలోచన చేయాలి. ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి పీఠంలో కూర్చొని ఇప్పుడు హామీలు చూస్తుంటే భయమేస్తుంది చెప్పడం సిగ్గుచేటన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదు. ఎప్పుడు అమలు చేస్తారో కూడా తెలియడం లేదు. కూటమినేతల మాటలు నమ్మి మహిళలు ఓట్లు వేశారు. ఇప్పుడు హామీ అమలు చేయకుండా జాప్యం చేస్తున్నారు. నమ్మి ఓట్లు వేసిన వారిని మోసం చేయడం నమ్మకద్రోహమే. మహిళలకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలన్నారు. సామాజిక భద్రత పింఛన్లపై సర్వేలు నిర్వహించి 1.80 లక్షల పింఛన్లు తొలగించి రూ.1000 పెంచడం ఏంటని నిలదీశారు. మరో 7 ఏడు నుండి 8 లక్షల పింఛన్లు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.1.30 లక్షల కోట్ల అప్పు చేశారని, ఆ డబ్బు ఏం చేశారని ప్రశ్నిస్తే చెప్పే నాదుడే కరువయ్యారన్నారు. ఇంత అప్పు చేసిన అభివృద్ధి, సంక్షేమం, ఉనికే లేదని ఎద్దేవా చేశారు. డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని కడప నుంచి విజయవాడకు లేదా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి తరలించేందుకు కుట్ర జరుగుతుందని విమర్శలు వస్తున్నాయి.. అటువంటి ఆలోచనలు మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని విజయ జ్యోతి విమర్శించారు.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న రోజుల్లో పోరాటాలకు శ్రీకారం చుడతామని తెలిపారు.. సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని విభజన హామీల పేర్కొని ఇప్పుడు విస్మరించడం సరికాదన్నారు. కూటమినేతలకు వచ్చిన సూచనలు, వినతులు, యువగళంలో వచ్చిన రిప్రజెంటేషన్, జనవాణి రూపంలో జనసేనకు వచ్చిన వినతులు మరియు ఆన్లైన్లో వచ్చిన సూచనలు అన్ని క్రోడీకరించి ప్రజా మేనిఫెస్టో తయారుచేమే అని చెప్పుకుంటున్న కూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేనియెడల ప్రజా ఆందోళన తప్పదని కాంగ్రెస్ పార్టీ కూటమినేతలను డిమాండ్ చేసింది. నిరసన కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, కదిరి ప్రసాద్ గౌడ్ కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి, మహబూబ్ బాషా (మాస్) చిన్న కుల్లాయప్ప, గిద్దలూరు గౌరీ, శివకుమార్, మల్లికార్జునరెడ్డి, ప్రసాద్ రెడ్డి, పిడి సంజయ్ కాంత, హమీద్, రహమతుల్లా ఖాన్, కమల్ భాష, జహుర్, అహ్మద్, సయ్యద్ గౌస్ పీర్, రఫీఖ్ ఖాన్, ముబారక్, శ్యామలమ్మ, సాయి కృష్ణ, గఫార్, యశ్వంత్, ఫైరోజ్, చంద్రశేఖర్ రెడ్డి, దినకర్ రెడ్డి, ఖాజా పీర్, వంశీ, హరిప్రసాద్, సిద్ధిఖ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాలకు వెంటనే రైతులకు యూరియాను అందుబాటులోకి తేవాలి

ఖాజీపేట, మేజర్‌న్యూస్ : వైఎస్ఆర్ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయము నందు మంగళవారం రోజున జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి రాఘవరెడ్డి మరియువైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షులు మురళీమోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి రైతు విభాగం మైదుకూరు నియోజకవర్గం అధ్యక్షులు నాగిరెడ్డి లు కలసి నియోజకవర్గంలో రైతులకు యూరియకొరత చాలా ఎక్కువగా ఉందని వెంటనే రైతు సేవా కేంద్రాలలో యూరియను రైతులకు అందుబాటులోకి తేవాలన్నారు గత సంవత్సరం జగన్ సర్కార్ విడుదల చేసిన క్రాప్ డామేజ్ డబ్బులు దాదాపు మండలంలో వందకు పైగా రైతులకు వివిధ కారణాల చేత అకౌంటు సరిగా లేదని బ్యాంక్ ఐఎఫ్ఎస్సి కోడ్ లేదని కారణాలు చూపుతూ క్యాప్ డామేజ్ డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయకుండా నిలిపివేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషమై పలు పర్యాయాలు మండల సమావేశాల యందు అధికారులు దృష్టికి తెచ్చిన ఎలాంటి ఉపయోగం లేదన్నారు పై విషయాలపై జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు కు వినతిపత్రం ఇచ్చి వారి దృష్టికి తేవడం జరిగిందని. ఈ సమస్యలపై ఒకటి రెండు రోజులలో రైతు భరోసా కేంద్రాలలో యూరియాను అందుబాటులోకి



తెచ్చి రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తామని అదేవిధంగా రైతులకు రావలసిన క్రాప్ డామేజ్ డబ్బుల విషయము ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కూన వారి పల్లి సర్పంచ్ భూమన.సుబ్బారెడ్డి మరియు దుంపలగట్టు సర్పంచ్ రెడ్యం రామకృష్ణ రెడ్డి పలువురు వై.సీ.పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామన్నతులపల్లి గ్రామంలో అక్రమంగా మట్టి తవ్వకాలు



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని రామన్నతులపల్లి పొలాల్లో దళితులకు కేటాయించిన పట్టా భూముల్లో రామన్నతులపల్లికి చెందిన కొంతమంది పెత్తందారులు అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారు. గత నాలుగు రోజులుగా హిటాచి పెట్టి టిప్పర్లతో ఈ మట్టి రవాణాను కొనసాగిస్తున్నారు. అక్రమార్కులకు గతంలో ఎన్ని సార్లు రెవెన్యూ అధికారులు చెప్పినా ఫలితం లేకుండా పోయిందన్నారు.వారు అక్రమ రవాణా కొనసాగించడం కొనసాగిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లో అక్రమ రవాణా కొనసాగుతోంది. తమ వెనుక ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వ పెద్దలు ఉన్నారని మమ్మల్ని ఏమి చేయలేరని దళితులను బెదిరిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి ఈ మట్టి తోకాలు ఆపించాలని భూమి యజమానులు కోరుతున్నారు.

# పొలతల శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి,**

కమలాపురం, మేజర్‌న్యూస్ : మహాశివరాత్రి పొలతల మల్లేశ్వర స్వామి మహోత్సవాల సందర్భంగా కమలాపురం శాసనసభ్యులు కృష్ణ కృష్ణ చైతన్య రెడ్డి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పత్తా నరసింహారెడ్డి లు పోస్టర్ ఆవిష్కరించారు. సోమవారం కమలాపురం టిడిపి కార్యాలయంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెళ్ళి వారి మండలం గంగనపల్లె పంచాయతీలో వెలసిన పొలతల పుణ్య క్షేత్రం మహాశివరాత్రి ఉత్సవాలు ఈనెల 25, 26 తేదీలలో నిర్వహిస్తారని తెలిపారు. శివపార్వతుల కళ్యాణం ఘనముగా జరుగునన్నారు. అలాగే రాత్రి రథోత్సవం గ్రామస్తములో హరికథ ,చెక్కభజన ,సాంస్కృతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. స్వామి కృపకు ప్రతి ఒక్కరూ పాత్రులు కావాలని కోరారు. అనంతరం ఆలయ ఈవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి నరసింహారెడ్డిల సహకారంతో పొలతల మల్లేశ్వర స్వామి మహోత్సవాలు ఏర్పాట్లను



నిర్వహిస్తున్నామని తెలిపారు. మహాశివరాత్రి పండగ సందర్భముగా భక్తులందరూ పాల్గొని దేవుని ఆశీస్సులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆలయ చైర్మన్ రాజారెడ్డి ఆలయ సిబ్బంది టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రమేష్ నాయుడు జన్మదిన వేడుకలు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు జన్మదిన వేడుకలను పోరుమామిళ్ల పట్టణంలో మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం బిజెపి నాయకులు కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నారోజు రమణాచారి,భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి మనోహర్ రెడ్డి, మండల కార్యదర్శి మోహన్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు కందుకూరు చెన్నయ్య,పోకల బ్రహ్మయ్య బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ కే ఆర్, ఎస్ కే ఆర్ గవర్నమెంట్ మహిళా కళాశాల బొటని విద్యార్థినుల క్షేత్ర సందర్శన

**డాక్టర్ సుబ్రహ్మణ్యం**

కడప మేజర్ న్యూస్ : ఎస్ కే ఆర్, ఎస్ కే ఆర్ గవర్నమెంట్ మహిళా కళాశాల బొటని విద్యార్థినులు 18 తేదీన మదనపల్లె దగ్గర ఉన్న హార్సిలీ హిల్స్ ను బాటనీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. ఇది వారి సిలబస్ ప్రకారం ప్రతి విద్యార్థిని కచ్చితంగా క్షేత్ర పర్యటన చేయవలసి ఉంటుంది. ఈ పర్యటనలో విద్యార్థినులు హార్స్లీ హిల్స్ లో ఉన్న అతి పురాతన యూకలిప్టస్ చెట్లలో ఒక చెట్టును దాని యొక్క చుట్టు కొలతను అది పెరిగిన రీతిని గమనించారు అంతేకాకుండా అక్కడ తిరిగే వివిధ రకాల ఔషధ మొక్కలను గుర్తించి వాటి యొక్క ఔషధ లక్షణాలను తెలుసుకో తెలుసుకున్నారు. అంతేకాకుండా హార్స్లీ హిల్స్ ఆంధ్ర ప్రదేశ్ లోనే ఎత్తైన ప్రాంతం ఇక్కడ ఉన్న వాతావరణ పరిస్థితులు అక్కడ పెరిగే మొక్కలు వాటిని గుర్తించడం వర్గీకరించటం, అక్కడ ఉన్న పర్యావరణ పరిస్థితులను అర్థం చేసుకోవడం జరిగింది. అక్కడ ఉన్న కొండ రాతిపై మరియు చెట్ల బోధలపైన పెరిగే లైకెన్లను




గుర్తించడం జరిగింది. అనంతరం మదనపల్లి లోని ప్రకృతి వనంలో చేసే సేంద్రీయ వ్యవసాయం చేసే పద్ధతులను అక్కడ పండించిన పంటలను వారు ఆ పంటలను ఏ విధంగా అదనపు ఆదాయం వచ్చే రీతులను చేస్తున్నారో తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదటి ద్వితీయ బోటనీ విద్యార్థినులు 50 మంది పాల్గొన్నారు. వీరితోపాటు అధ్యాపకులు నాగరత్నమ్మ , అనురాధ పాల్గొన్నారు.

# అందరూ కలిసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : సీఐ ఎస్.కె రోషన్



కమలాపురం, మేజర్‌న్యూస్ : మీ యొక్క పరిసరాల్లో మీ ఇంటి ఆవరణంలో స్తోమత ఉన్నవాళ్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొవాలని సీఐ రోషన్ తెలిపారు మంగళవారం జిల్లా యస్.పి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, కడప డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సూచనల మేరకు సీఐ ఎస్.కె రోషన్ , యస్.ఐ ప్రతాప్ రెడ్డి తో కలిసి ఆటో ద్వారా కమలాపురం మండల ప్రజలకు ఇటీవల జరుగుతున్న దొంగతనాల గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈమధ్య కాలంలో జిల్లాలోని పలుచోట్ల దొంగతనాలు ఎక్కువయ్యాయని ముఖ్యంగా తాళం వేసి ఇల్లు, ఒంటరిగా జనసంచారం లేకుండా ఉండే చోట సంచరించే పశువుల మేపడానికి వెళ్ళిన మహిళ దగ్గర చైన్ స్నాచింగ్ జరుగుతున్నాయన్నారు. కావున ప్రజలు విలువైన బంగారు ఆభరణాలు డబ్బు మొదలు వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరచుకో వాల్సిందిగా అవగాహన కల్పించారు పొలం పనులకు వాకింగ్ కి పశువులు మేపుకోవడానికి వెళ్లే మహిళలు బంగారు ఆభరణాలను ధరించకుండా ఉండేవిధంగా చూసుకోవాల్సిందిగా తెలిపారు ఒకవేళ బంగారు ఆభరణాలు ధరిస్తే అవి బయటికి కనిపించకుండా ఉండే విధంగా జాగ్రత్తగా తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఇప్పుడు ఎండాకాలం కావున ఇంటి ముందు ఇంటి పైన నిద్రపోయేవారు విలువైన వస్తువులు ఇంట్లో లేకుండా చూసుకోవాలని వాటిని బ్యాంకు లాఖరులో పెట్టుకొని భద్రపరచుకోవాల్సిందిగా తెలిపారు ఇంటికి తాళాలు వేసే దాంట్లో ఒకటికి రెండుసార్లు పరిశీలించి తాళాలు వేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతున్న కొత్త వ్యక్తులు వారికి తారసపడిన యెడల వారి యొక్క వివరాలను కమలాపురం ఎస్ఐ 912110052532కు కమలాపురం సిఐ 9121100 529 కు సమాచారం ఇవాళ అన్నారు మీ యొక్క పరిసరాల్లో మీ ఇంటి ఆవరణంలో స్తోమత ఉన్నవాళ్లు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ఏదైనా అంటూ వర్స్ ఇన్సిడెంట్ జరిగిన వాటిని అరికట్టడంలో ఈ సీసీ కెమెరాలు వినియోగం చాలా ఉపయోగపడుతుంది కాబట్టి వాటిని ఏర్పాటు చేయాల్సిందిగా ప్రజలకు తెలిపారు.

# సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీడీవో భాస్కర్ బాబు

అట్లూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా బ్యాంక్ అనుసంధానంతో అందిస్తున్న సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం అట్లూరు మండలంలోని ఎంపిడీవో కార్యాలయంలో బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలను నిర్వహించారు ఈ సందర్భంగా అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం బిసి కార్పొరేషన్ ద్వారా అట్లూరు మండలానికి 30 యూనిట్లను మంజూరు చేశారని ఇందులో కాపులకు 4,ఓసి లకు 1, వైశ్యులకు 1, బిసి లకు 24, యూనిట్లు చొప్పున మొత్తం 30 మందికి సబ్సిడీ రుణాలను మంజూరు చేశారని తెలిపారు 30 యూనిట్లకు మండల వ్యాప్తంగా ఆయా కులాల రిజర్వేషన్ ప్రకారం 375 మంది ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఇంటర్వ్యూలకు 365 మంది దరఖాస్తుదారులు హాజరయ్యారని అన్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు బ్యాంకు మేనేజర్ జస్వంత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రాయుడు, బద్వేల్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీలు ఆనందరావు, సుధాకర్ బాబు , వెంకటసుబ్బయ్య , వెల్ఫేర్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## 19న బిసి ఈడబ్ల్యూఎస్ కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఇటీవల బిసి ఈ డబ్ల్యూ స్ కాపుకార్పొరేషన్‌క్రింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రేపు అనగా 19 -2-2025 బుధ వారం ఉదయం10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని అన్ని రకాల బ్యాంకులు సిబ్బంది కూడా హాజరవుతారని కాబట్టి లబ్ధిదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు కచ్చితంగా అప్లై చేసుకున్న లబ్ధిదారుడు హాజరుకావలెను అప్లికేషన్స్ తో సహా ఒరిజినల్ సర్టిఫికెట్లు తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## బీసీ రుణాల ఇంటర్వ్యూలకు 400 మంది హాజరు

**రామాపురం మేజర్‌న్యూస్:** మండలంలోని 13 గ్రామాల పంచాయతీ పరిధిలో బీసీ రుణాల కు 500 మంది దరఖాస్తు చేసుకోగా 400 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీవో జాషువా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కాపు. బీసీ లకు సబ్సిడీ రుణాలకు 40యూనిట్లు మంజూరయ్యాయని అందులో 10 యూనిట్లు కాపులకు 30 యూనిట్లు బీసీలకు మంగళవారం ఇంటర్వ్యూలు స్థానిక ఎంపీడీవోకార్యాలయంలోనిర్వహించినట్లుఆయనతెలిపారు. ఇంటర్వ్యూలలో ఏపీజీపి మేనేజర్ ఎస్బిఐ మేనేజర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్లు ఆధ్వర్యంలోవారుఇంటర్వ్యూలుచేసిఅభ్యర్థులనుంచిదరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూఅర్హులైనలబ్ధిదారులకు సబ్సిడీరుణాలుమంజూరుచేస్తామనిఆయాబ్యాంక్ మేనేజర్ల ఫీల్డ్ ఆఫీసర్లు తెలిపారు.

# నేరస్థులకు కొమ్ముకాస్తున్న వైకాపా,మాజీ సీఎం వై.ఎస్.జగన్

– యాసిడ్ దాడి బాధితురాలికి తెదేపా అండగా నిలిచింది – ఆ పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** నేరస్థులకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి, వైసిపి పార్టీ కొమ్ముకాస్తున్నారని,చట్టరీత్యా నేరం జరినట్లు పోలీసులు కోర్టు ఎదుట ప్రవేశపెట్టిన వల్లభనేని వంశీని జైలులో జగన్మోహన్ రెడ్డి పరామర్శించడం నేరస్థులను సమర్థించడమేనా అంటూ తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ విమర్శలు గుప్పించారు. మంగళవారం నిమ్మనపల్లె సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైసిపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,అధికార ప్రతినిధి యాంకర్ శ్యామలపైన విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంలో వుండగా ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన డ్రైవర్ సుబ్రహ్మణ్యం చంపి డోర్ డెలివరీ చేసిన చరిత్ర ఉందన్నారు. అలాంటి వ్యక్తిని పక్కన కుర్చో పెట్టుకుని సభలు,సమావేశాలు పెట్టడం, జైలు నుంచి విడుదల యితే ఘనస్వాగతం పలకడం వైసిపికే దక్కిందన్నారు. చరిత్ర లిఖించదగిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య నియోజకవర్గం అయిన గన్నవరం నుంచి వంశీ నేరాలు చేస్తే అతనికి మద్దతు ఇస్తావా జగన్మోహన్ రెడ్డి అని ప్రశ్నించారు. దళిత వ్యక్తి పిర్యాదు చేశాడని అతడిని బంధించి,దాడి చేశాడని,టిడిపి కార్యాలయంపైన దాడి,దౌర్జన్యాలపైన పోలీసులు వంశీని జైలుకు పంపిస్తే నీవు వెళ్ళి పరామర్శించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. మరోవైపు యాంకర్ శ్యామల అవాకులు,చవాకులు పేలడం ప్రజలు నవ్వుకుం టున్నారని ఎద్దేవా చేశారు. యువతిపైన యాసిడ్ దాడి జరిగితే మంత్రి రాంప్రసాద్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని బాధితురాలికి అండగా నిలచి మెరుగైన వైద్యం కోసం బెంగుళూరు వైదేహి హాస్పిటల్ తరలించడం జరిగిందని వివరించారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా దగ్గర వుండి ఆమె ఆరోగ్యం కుదుటపడే వరకు వైద్యం అందించాలని హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడడం, కుటుంబానికి అండగా నిలవడం ప్రజలు హర్షిస్తున్నారన్నారు. మరోవైపు పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి యువతి స్వగ్రామం ప్యారంపల్లికి వెళ్ళి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి వారికి అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నేరం ఎవరూ చేసిన వదలిపెట్టే ప్రసక్తి లేదని సిఎం చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారని, నిందితుడిని పట్టుకుని జైలుకు పంపడం జరిగిందనే వాస్తవం శ్యామల గ్రహించాలన్నారు. తప్పు చేస్తే సొంత పార్టీ వారికైనా శిక్ష తప్పదని తెలుగుదేశం పార్టీ,సిఎం చంద్రబాబునాయుడు రుజువు చేశారని వివరించారు. అకారణంగా వైసిపి ప్రభుత్వంలో సిఎం చంద్రబాబునాయుడు,నేటి మంత్రులు అచ్చం నాయుడు,సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు మరికొంత మందిని జైలుకు పంపించారని,కాని తప్పు చేసినట్లు నిరుపించలేక పోయారన్నారు. తప్పును తప్పుగానే చూడాలని,తప్పును వెనుకేసుకొచ్చి నేరస్థుల పార్టీగా వైసిపి మిగిలిపోయిందని విమర్శించారు.

## రెండు స్కూటర్లు ఢీకొని ముగ్గురికి తీవ్ర గాయాలు

**రామాపురం మేజర్ న్యూస్ :** కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం అటవీ శాఖ చెక్ పోస్ట్ జగనన్న కాలనీ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు స్కూటర్లు ఢీకొని వెంకట సుబ్బరాయుడు బండి వెంకట సుబ్బరాయుడు శ్రీనివాసులకు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామాపురం మండలం ఓబుల్ రెడ్డి గారి పల్లెకు చెందిన వెంకట సుబ్బరాయుడు. బండి వెంకట సుబ్బరాయుడు. శ్రీనివాసులు. వీరు కూలి పని కోసం జగనన్న కాలనీకి స్కూటర్లో వెళుతుండగా మార్గమధ్యంలో అటవీ శాఖ చెక్ పో జగనన్న కాలనీ సమీపానికి రాగానే వెనుక వైపు నుంచి కడప వైపు నుంచి రాయచోటి వైపు వెళుతున్న కడపకు చెందిన మౌలాలి స్కూటర్ రాయచోటికి వస్తుండగా ముందు వెళ్తున్న స్కూటర్ను ఢీకొన్నది. ఈ సంఘటన లో ముందు వెళ్తున్న వారికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామపురం పోలీస్ లు చేరుకొని. గాయపడిన వారిని ప్రథమ చికిత్స కోసం



రాయచోటి ఆసుపత్రికి 108 ద్వారా తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వం విప్ ఆరవ శ్రీధర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అకేపాటి ప్రతాప్ రెడ్డి నాగవరం

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబుళవారిపల్లి మండలం ఒక మారుమూల పల్లెలోజన్మించి ఉన్నతవిద్య అభ్యశించి టీడీపీ ఇంచార్జి ముక్క రూపానందరెడ్డి ఫ్యామిలీ ఆదేశాలమేరకు ముక్కవారి పల్లి సర్పంచ్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించి ప్రజల మన్ననలు పొందిన ఆరవ శ్రీధర్ అనూహ్యంగా ముక్క రూపానందరెడ్డి సూచన మేరకు కోడూరు నియోజకవర్గానికి ఎన్డీఏ కూటమి తరపున ఎమ్మెల్యేగా పోటి చేసి 20 సంవత్సరాలచరిత్రను తిరగ రాసిఎమ్మెల్యేగాఘనవిజయం సాధించి ప్రభుత్వంవిప్‌గాబాధ్య తలు స్వీకరించి ప్రజలకుఅందుబాటులో ఉన్నటువంటి ఆరవశ్రీధర్‌కి ఎన్డీఏ కూటమి తరపున ప్రజల తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు ఇట్లు అకేపాటి ప్రతాప్ రెడ్డినాగవరంఆరవశ్రీధర్ మాట్లాడుతూనేనుఇలాఉండడానికి కారణం అయినాశ్రీ ముక్క రూపానందరెడ్డి సతీమణివరలక్ష్మిఅమ్మ యవనాయకుడు సాయి వికాస్ రెడ్డి , విశాల్ రెడ్డి కి అందరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అలాగే ప్రజలందరికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

